# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శుక్రవారం, జనవరి 24, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## ఐటీ ఉద్యోగులను తక్కువ చేసి చూడొద్దు: కేటీఆర్



హైదరాబాద్: "నన్ను ఒక ఐటీ ఉద్యోగి అంటూ తక్కువ చేసి మాట్లాడొచ్చని అనుకునేవాళ్లకి ఒకటే చెప్పదలుచుకున్నాను. ఐటీ ఉద్యోగులను ఎప్పటికీ తక్కువ చేసి చూడొద్దు" అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో గురువారం ఆయన పోస్ట్ చేశారు. "ఐటీ పరిశ్రమల్లో ఉండాలంటే నిజమైన ప్రతిభ, విద్య, అంకితభావం అనేవి చాలా అవసరం. కానీ సంచుల కొద్దీ డబ్బులతో ఎమ్మెల్యేలను కొనడానికి, దిల్లీ బాసులకి డబ్బులు పంపడానికి ఇవేమీ అవసరం లేదు. ఐటీ, అనుబంధ సంస్థల్లో ఉన్న నా అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ములకు సలాం. మీ విద్యార్హతలకు, నిబద్ధతకు కొందరు యాక్సిడెంటల్ రాజకీయ నాయకులు సరితూగరు. అలాంటివాళ్లు ప్రవేశపెట్టే అనాలోచిత విధానాలకు మనం భారీ మూల్యం చెల్లించుకుంటున్నాం" అని కేటీఆర్ పేర్కొన్నారు.

# రూ. 91,500 కోట్ల ఒప్పందాలు

**వెల్లువెత్తిన పెట్టుబడులు.. అమెజాన్ రూ.60 వేల కోట్లు.. టిల్మాన్ గ్లోబల్ హెూల్డింగ్స్ రూ.15 వేల కోట్లు**

### దావోస్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి బృందంతో పలు సంస్థల ఎంఓయూలు

### వీటి ద్వారా 25,800 మందికిపైగా ఉద్యోగాలు పొందే వీలు



హైదరాబాద్: దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక 55వ వార్షిక సదస్సులో నాలుగో రోజు రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తాయి. ఇప్పటికే ఈ విషయంలో సరికొత్త రికార్డు నెలకొల్పిన తెలంగాణ.. మరో భారీ మొత్తాన్ని సాధించింది. గురువారం ఒక్కరోజే అమెజాన్ (రూ.60 వేల కోట్లు), టిల్మాన్ గ్లోబల్ హెూల్డింగ్స్ (రూ.15 వేల కోట్లు), అక్షత్ గ్రీన్‌టెక్ (రూ.7 వేల కోట్లు), ఉర్సా క్లస్టర్స్ (రూ.5 వేల కోట్లు), బ్లాక్ స్టోన్ (రూ.4,500 కోట్లు) వంటి ఐదు అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు తెలంగాణలో రూ.91,500 కోట్ల పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చాయి. వీటితోపాటు ఇన్ఫోసిస్, విప్రో వంటి ప్రముఖ ఐటీ సంస్థలు రాష్ట్రంలో తమ ప్రాంగణాలను పెద్దఎత్తున విస్తరించనున్నట్లు ప్రకటించాయి. ఎక్లాట్ హెల్త్ కేర్ సొల్యూషన్స్ నూతన ప్రాంగణాన్ని నెలకొల్పనుండగా.. సుహానా మసాలా, ఎకో ఫ్యాక్టరీ ఫౌండేషన్ సంయుక్తంగా ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చాయి. ఆయా సంస్థల ద్వారా రాష్ట్రంలో 25,800 మందికిపైగా ఉద్యోగావకాశాలు పొందనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, పెట్టుబడులు ప్రచార శాఖ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులతో భేటీ అయిన ఆయా సంస్థల ప్రతినిధులు రాష్ట్రంలో పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.

#### టిల్మాన్ గ్లోబల్ హెూల్డింగ్స్ డేటా సెంటర్

హైదరాబాద్‌లో రూ.15 వేల కోట్ల పెట్టుబడులతో 300 మెగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ ఏర్పాటుకు అమెరికాకు చెందిన 'టిల్మాన్ గ్లోబల్ హెూల్డింగ్స్' సంస్థ ముందుకొచ్చింది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో జయేశ్ రంజన్, ఉన్నతాధికారులు టిల్మాన్ గ్లోబల్ హెూల్డింగ్స్ ప్రెసిడెంట్ సచిత్ అహూజాతో ఈ ఒప్పందం చేసుకున్నారు. ఏఐ ఆధారిత అప్లికేషన్లు, క్లౌడ్ సేవలు, డేటా ప్రాసెసింగ్‌కు ఈ డేటా సెంటర్ ఉపయోగపడుతుంది. టిల్మాన్ గ్లోబల్ హెూల్డింగ్స్‌తో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యం హైదరాబాద్ స్థాయిని మరింత పెంచుతుందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. సచిత్ మాట్లాడుతూ.. తెలంగాణలో ఉన్న మౌలిక సదుపాయాలు, దార్శనిక నాయకత్వం తమను ఆకట్టుకుందని తెలిపారు.

#### సోలార్ సెల్స్ తయారీ యూనిట్

అత్యాధునిక సోలార్ సెల్స్, మాడ్యూల్స్ తయారీ యూనిట్ స్థాపించేందుకు 'మైత్రా ఎనర్జీ' గ్రూప్‌నకు చెందిన 'అక్షత్ గ్రీన్ టెక్' కంపెనీ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. కంపెనీ తరఫున డైరెక్టర్ గిరీశ్ గెల్లి హాజరయ్యారు. ఈ కంపెనీ 6.9 గిగావాట్ల సోలార్ సెల్స్.. 6.9 గిగావాట్ల సోలార్ మాడ్యూల్స్ తయారీ యూనిట్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తుంది. ఈ ప్రాజెక్టుపై రూ.7 వేల కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. దాదాపు 2,500 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. స్థానికంగా మరింత మందికి ఉపాధి లభిస్తుంది.

#### హైదరాబాద్‌లో ఉర్సా క్లస్టర్స్ ఏఐ డేటా సెంటర్ హబ్

అమెరికాకు చెందిన మరో కంపెనీ 'ఉర్సా క్లస్టర్స్' రాష్ట్రంలో అత్యాధునిక ఏఐ ఆధారిత డేటా సెంటర్ హబ్‌ను స్థాపించనుంది. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో ఈ సంస్థ అవగాహన ఒప్పందం చేసుకుంది. కంపెనీ సీఓఓ సతీశ్ అబ్బూరి, సీఆర్ఓ ఎరిక్ వార్నర్ గురువారం ఈ ఒప్పందంపై సంతకం చేశారు. హైదరాబాద్‌లో 100 మెగావాట్లతో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తామని కంపెనీ సీఈవో పెందుర్తి తెలిపారు. ఈ ప్రాజెక్టుపై దాదాపు రూ.5 వేల కోట్లు పెట్టుబడులు పెడుతున్నట్లు ప్రకటించారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ఉర్సా భాగస్వామ్యంతో అత్యాధునిక సాంకేతిక రంగంలో రాష్ట్రం మరో ముందడుగు వేస్తుందన్నారు.

#### బ్లాక్ స్టోన్ డేటా సెంటర్

పెట్టుబడులు, మౌలిక సదుపాయాల్లో ప్రపంచంలో అగ్రగామి సంస్థగా గుర్తింపు పొందిన 'బ్లాక్ స్టోన్' హైదరాబాద్‌లో 150 మెగావాట్ల డేటా సెంటర్‌ను నెలకొల్పనుంది. ఈ మేరకు బ్లాక్ స్టోన్ లూమినా (బ్లాక్‌స్టోన్ డేటా సెంటర్ విభాగం)తోపాటు.. జేసీకే ఇన్‌ఫ్రా.. ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ప్రతిపాదిత డేటా సెంటర్ స్థాపనకు రూ.4,500 కోట్ల వరకు వ్యయం చేస్తారు. ఇంధన సామర్థ్యం, అధునాతన శీతలీకరణ వ్యవస్థలు, సైబర్ భద్రత ప్రొటోకాల్ అవసరాలకు సంబంధించి ఏఐ ఆధారిత సేవలను ఈ డేటా సెంటర్ అందిస్తుంది.

#### ఇన్ఫోసిస్ భారీ విస్తరణతో కొత్తగా 17 వేల ఐటీ ఉద్యోగాలు

ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థ 'ఇన్ఫోసిస్' హైదరాబాద్‌లో తమ ఐటీ క్యాంపస్‌ను విస్తరించనుంది. పోచారంలో ఉన్న క్యాంపస్‌లో

- మిగతా 2వ పేజీలో



## ట్రంప్‌నకు చుక్కెదురు..

### జన్మతః పౌరసత్వ రద్దు ఆదేశాలను నిలిపివేసిన కోర్టు

అమెరికా: అమెరికా అధ్యక్షుడిగా ఇటీవలే ప్రమాణం స్వీకారం చేసిన డొనాల్డ్ ట్రంప్‌నకు మింగుడు పడని విషయం. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా వచ్చే పౌరసత్వ హక్కును ట్రంప్ రద్దు చేసిన విషయం తెలిసిందే. దీనిపై అమెరికాలో సియాటిల్ ఫెడరల్ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఆ రద్దు ఆదేశాలను న్యాయమూర్తి అడ్డుకున్నారు. ఆ ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ట్రంప్ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. జనవరి 20న యూఎస్ అధ్యక్షుడిగా ప్రమాణం స్వీకారం చేసిన వెంటనే ట్రంప్ పలు కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. పారిస్ ఒప్పందంతో పాటు డబ్ల్యూహెచ్‌వో నుంచి వైదొలగడం, ప్రభుత్వ ఉద్యోగుల ఇంటి నుంచి పని విధానాన్ని రద్దు చేయడం, ప్రభుత్వ నియామకాలపై నిషేధం, క్యాపిటల్ హిల్‌పై దాడిచేసిన వారికి క్షమాభిక్ష పెట్టడం, వలస వచ్చిన వారి పిల్లలకు జన్మతః వచ్చే పౌరసత్వ రద్దు నిర్ణయం ఉన్నాయి. దీంతో ట్రంప్ నిర్ణయంపై డెమొక్రాట్‌ల నేతృత్వంలోని వాషింగ్టన్, అరిజోనా, ఇల్లినాయిస్, ఓరేగాన్ రాష్ట్రాలు కోర్టును సియాటిల్ ఫెడరల్ కోర్టును ఆశ్రయించాయి. అమెరికా రాజ్యాంగం 14వ సవరణ ప్రకారం.. పౌరసత్వ చట్టం నిబంధనలకు ట్రంప్ ఆదేశాలు వ్యతిరేకమని వాదించాయి. అమెరికాలో పుట్టిన ఎవరికైనా పౌరసత్వం లభిస్తుందని న్యాయవాదులు వాదించారు. దీంతో సియాటిల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ జాన్ కాఫ్నర్.. జన్మతః పౌరసత్వ రద్దు కార్యనిర్వాహక ఆదేశాలను తాత్కాలికంగా నిలుపుదల వేస్తూ తీర్పు ఇచ్చారు. ఇక పౌరసత్వ రద్దుకు సంబంధించి ఇప్పటికే 22 రాష్ట్రాలు, పలు పౌరసంఘాలు కోర్టుల్లో పలు దావాలు వేశాయి.



## ఆర్టీసీలో నియామకాలు చేపడుతున్నాం

### మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్: ప్రయాణికుల సౌకర్యాలు మెరుగుపరచడానికి ఆర్టీసీలో కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నామని, గత ప్రభుత్వం పదేళ్లలో కొనుగోలు చేయలేదని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 3,500 మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందినా.. ఒక్క ఉద్యోగినీ నియమించలేదన్నారు. తాము 3038 మంది డ్రైవర్లు, కండక్టర్లతో పాటు కారుణ్య నియామకాలను చేపడుతున్నామన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో రూ.2 కోట్ల వ్యయంతో ఆధునికీకరించిన

2లో



## ఇదీ మా ఏపీ బ్రాండ్

**ప్రపంచానికి తెలిపేలా దావోస్‌లో సీఎం చంద్రబాబు ప్రయత్నాలు**

**దిగ్గజ పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు**

**రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న విస్తృత అవకాశాలపై చర్చ**

**కొత్త పారిశ్రామిక విధానాల్లోని సౌలభ్యాల ప్రస్తావన**

అమరావతి : ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడం ద్వారా రాష్ట్రానికి భారీగా పెట్టుబడుల ఆకర్షణ కోసం నెట్‌వర్క్ ఏర్పాటు చేయడమే లక్ష్యంగా సాగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాలుగు రోజుల దావోస్ పర్యటన గురువారంతో ముగిసింది. ప్రపంచ పెట్టుబడుల సదస్సులో పాల్గొన్న ఆయన.. ప్రముఖ సంస్థల సీఈవోలు, అధిపతులు, పలు దేశాల ప్రతినిధులతో చర్చలు జరిపారు. వివిధ రంగాలకు చెందిన సుమారు 15 అత్యున్నత వాణిజ్య సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సుల్లో విరామం లేకుండా గడిపారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, అందుకు అనువైన పరిస్థితులను వివరించారు. నాలుగు రోజుల దావోస్ పర్యటన ముగించుకుని గురువారం అర్ధరాత్రి పొద్దుపోయిన తర్వాత దిల్లీకి చేరుకున్నారు.

#### విరామం లేకుండా సమావేశాలు

దావోస్ నుంచి రాష్ట్రానికి తిరిగి వచ్చే ముందు వరకు సీఎం వివిధ సంస్థల అధిపతులు, వివిధ రంగాల ప్రముఖులతో సమావేశమై రాష్ట్రాభివృద్ధి కోసం చర్చలు జరిపారు. ప్రఖ్యాత పర్యావరణవేత్త, చె హెూల్డింగ్స్ వైస్ ఛైర్మన్ ఆండ్రీ హాఫ్‌మన్‌తో సమావేశమయ్యారు. యూఎన్‌డీపీ అధిపతి అచిమ్ స్టెయినర్‌తోనూ భేటీ అయ్యారు. మొదటి రోజు దావోస్ పర్యటనలో భాగంగా స్విస్‌మెన్, ఓర్లికాన్, ఆంగ్ట్స ఫిస్టర్, స్విస్ టెక్స్‌టైల్స్ సీఈవోలతో సమావేశమయ్యారు. రెండో రోజు సీఐఐ నిర్వహించిన ప్రత్యేక సెషన్‌లో పాల్గొని గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్ అంశంపై ప్రసంగించారు. స్వర్ణాంధ్ర-2047

- మిగతా 2వ పేజీలో



## లబ్ధిదారుల ఎంపికకు మరింత సమయం!

**26న లాంఛనంగానే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభం**

**గ్రామసభల్లో భారీగా దరఖాస్తులు వస్తున్న నేపథ్యంలోనే..**

హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను ప్రకటించడానికి మరింత సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం జరుగుతున్న గ్రామసభల్లో అర్హుల జాబితాను మాత్రమే ప్రకటిస్తున్నారు. లబ్ధిదారుల జాబితాను ప్రకటించడం లేదు. ఈ నెల 26న ప్రభుత్వం పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన తర్వాత కొంత సమయం తీసుకొని పూర్తి స్థాయి లబ్ధిదారుల జాబితా(నియోజకవర్గానికి 3,500 ఇళ్లు)ను ప్రకటించాలని సర్కారు భావిస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న గ్రామసభల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం పెద్దఎత్తున దరఖాస్తులు వస్తున్నాయి. ఇప్పటి వరకు సుమారు 8 లక్షల అర్జీలు వచ్చాయి. వీటిని పరిశీలించిన తర్వాతే పూర్తిస్థాయి జాబితాపై దృష్టి సారించాలని ప్రభుత్వం భావిస్తోంది. 'ప్రజాపాలన'లో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం మొత్తం 80.54 లక్షల దరఖాస్తులు వచ్చాయి. లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రేటర్ హైదరాబాద్ మినహా మిగతా అన్ని జిల్లాల్లో 100 శాతం యాప్ సర్వే పూర్తయింది. అయితే, తాము దరఖాస్తులిచ్చినా.. సర్వేయర్లు ఎవరూ రావడం లేదని పలు చోట్ల ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో గ్రామసభల్లో మళ్లీ దరఖాస్తులు తీసుకుంటున్నారు.

#### సొంత స్థలం ఉన్నవారు 13 లక్షల మంది

ప్రభుత్వం మొదటి విడతలో సొంత స్థలం ఉన్నవారికి ఇళ్లను మంజూరు చేస్తామని ప్రకటించింది. అలాంటివారు 13 లక్షల మంది ఉన్నట్లు యాప్ సర్వేలో తేలింది. అయితే, నియోజకవర్గాల్లో గ్రామాల వారీగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు. 'మా ప్రాంతంలో ఎన్ని ఇళ్లను మంజూరు చేశారు' అని ప్రస్తుతం జరుగుతున్న గ్రామసభల్లో ప్రజలు అడుగుతున్నప్పటికీ.. అధికారులు సమాధానం చెప్పలేకపోతున్నారు. రెండు జాబితాలకు(సొంత స్థలం ఉన్నవారు, లేనివారు) సంబంధించిన వివరాలను మండల స్థాయిలో ఎంపీడీవోలు, పురపాలికల్లో కమిషనర్ల లాగిన్‌లకు మాత్రమే పంపిస్తున్నారు. జిల్లా అధికారులకు, హౌసింగ్ శాఖ పీడీలకు ఈ సమాచారాన్ని అందించడం లేదు. దీంతో అధికార యంత్రాంగంలో కూడా లబ్ధిదారుల ఎంపికపై స్పష్టత కొరవడింది. ఈ నేపథ్యంలో జనవరి 26వ తేదీన పథకాన్ని ప్రారంభించినా.. లబ్ధిదారుల పూర్తి స్థాయి జాబితా రావడానికి మరింత సమయం పట్టే అవకాశాలు ఉన్నాయని హౌసింగ్ శాఖ అధికారులు అంటున్నారు. లబ్ధిదారుల జాబితాకు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆమోదం తప్పనిసరని.. ఇలాంటి ప్రక్రియలన్నీ పూర్తికావడానికి మరికొంత సమయం అవసరమని చెబుతున్నారు.



## ప్రభుత్వ నిర్ణయాలతో కుటుంబ సభ్యుల మధ్య చిచ్చు

### మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శ

హైదరాబాద్: 'ప్రభుత్వ నిర్ణయాలు, అధికారుల తీరు కుటుంబ సభ్యుల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఉన్నాయి. పింఛన్ డబ్బులను కూడా ఇంటిపన్ను కింద జమ చేసుకుంటే.. ఆ వృద్ధుల బతుకు ముందుకు సాగేదెలా' అని మాజీ మంత్రి టి.హరీశ్‌రావు ప్రశ్నించారు. మంచిర్యాల జిల్లాలో వృద్ధాప్య పింఛన్ డబ్బులను ఇంటిపన్నులో జమ చేయడం పట్ల హరీశ్‌రావు గురువారం 'ఎక్స్' వేదికగా స్పందించారు. "కుమారుడు ఇంటిపన్ను కట్టకుంటే.. తల్లికి వచ్చే వృద్ధాప్య పింఛన్ ఆపడం అన్యాయం. ఓవైపు లబ్ధిదారుల్లో కోత విధిస్తూ.. మరోవైపు చేతికందిన పింఛన్‌ను ఇంటిపన్ను బకాయిలో జమ చేయడం శోచనీయం. మంచిర్యాల జిల్లా, హాజీపూర్ మండలం, నంనూర్ పంచాయతీ పరిధిలో 15 మంది వృద్ధులకు వెంటనే పింఛన్లు చెల్లించాలి. ఇంటిపన్ను, ఇతర కారణాలు చెప్పి పింఛన్లు ఆపకుండా చర్యలు తీసుకోవాలి" అని హరీశ్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆర్టీసీలో నియామకాలు చేపడుతున్నాం

(మొదటి పేజీ తరువాయి)

ఆర్టీసీ బస్‌స్టేషన్‌ను ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2000 బస్సులు కొనుగోలు చేసిందన్నారు. మరో 600 బస్సులను స్వశక్తి మహిళా సంఘాల ద్వారా కొంటున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి పూర్తి స్థాయిలో ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెట్టాలని నిర్ణయించామని మంత్రి చెప్పారు. కొత్తగా పెద్దపల్లి, ములుగులలో ఆర్టీసీ బస్‌డిపోలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం కింద 134 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారన్నారు. తాము కార్గో సేవలు విస్తృతం చేస్తున్నామని, ఇందులో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఆసక్తి ఉన్నవారు సమీపంలోని డిపోలు, ఉన్నతాధికారులకు దరఖాస్తు చేసుకోవాలని పొన్నం సూచించారు. కార్యక్రమంలో కలెక్టర్ మనుచౌదరి, ఆర్టీసీ ఈడీ కె.ఎస్.ఖాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కేడం లింగమూర్తి పాల్గొన్నారు.

## ఇదీ మా ఏపీ బ్రాండ్

(మొదటి పేజీ తరువాయి)

దార్శనికపత్రంలోని పది ప్రాధాన్యత అంశాల గురించి కీలకంగా ప్రస్తావించారు. సముద్ర రవాణా రంగంలో ప్రపంచంలో గుర్తింపు పొందిన మెర్సెక్ సంస్థ, డేటా సెంటర్లు, ఐవోటీ రంగాల్లో ప్రముఖ సంస్థ సిస్కో, దక్షిణ కొరియాకు చెందిన ఎల్జీకెమ్, శీతల పానీయాల తయారీలో గ్లోబల్‌గా గుర్తింపు పొందిన కాల్స్‌బర్గ్ గ్రూప్, ఆర్సెలార్ మిత్తల్ గ్రూప్ సంస్థల ప్రతినిధులు, సీఈవోలతో సమావేశమై.. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని వారిని ఆహ్వానించారు. మూడో రోజు గూగుల్ క్లౌడ్, మలేసియాకు చెందిన పెట్రోనాస్, పెప్సికో, హిందుస్థాన్ యునీలీవర్, సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ మెటీరియల్స్ (సెన్మెట్), డీపీవరల్డ్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకులు బిల్‌గేట్స్‌తో సమావేశమై.. ఆరోగ్యం, విద్య, ఆవిష్కరణల కేంద్రంగా రాష్ట్రాన్ని మార్చేందుకు సహకరించాలని ఆయన్ను కోరారు. దీర్ఘకాలం తర్వాత కలుసుకున్న ఇద్దరూ గతంలో ఐటీ రంగ అభివృద్ధిలో చేసిన కృషి, అనుభవాలను గుర్తు చేసుకున్నారు.

### రాష్ట్రానికి రావాలని ఆహ్వానం

దావోస్‌లో 4 రోజులపాటు వివిధ రంగాలకు చెందిన వాణిజ్య సంస్థల ప్రతినిధులతో సీఎం సమావేశమై.. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు. వాణిజ్యాభివృద్ధికి, పారిశ్రామికవేత్తల కోసం తీసుకొచ్చిన పాలసీల గురించి చెప్పారు. 2047 స్వర్ణాంధ్ర లక్ష్యాలు.. పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సహకారాల గురించి వివరించారు. ఇక్కడి అనుకూల పరిస్థితులను స్వయంగా వచ్చి పరిశీలించాలని పెట్టుబడిదారులను ఆహ్వానించారు.



## గ్రామసభల్లో చదివేదే తుది జాబితా కాదు: మంత్రి పొంగులేటి

తిరుమలాయపాలెం: గ్రామసభల్లో చదివి వినిపించేదే తుది జాబితా కాదని, ఈ నెల 26వ తేదీ నుంచి అమలు కాబోతున్న నాలుగు సంక్షేమ పథకాల జాబితాలో పేర్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందొద్దని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలోని కేశవాపురం, తిప్పారెడ్డిగూడెం, జల్లేపల్లి, హైదర్‌సాయిపేట, పడమటితండా, జోగులపాడు, చంద్రుతండా, మహ్మదాపురం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు మంత్రి గురువారం శంకుస్థాపన చేశారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రామసభలను పరిశీలించారు. జల్లేపల్లిలో నిర్వహించిన గ్రామసభలో పొంగులేటి మాట్లాడుతూ.. జాబితాలో అనర్హుల పేరున్నట్టు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే విచారణ జరిపిస్తామని, వాస్తవమని తేలితే తొలగిస్తామన్నారు. జాబితాలో పేరు రానివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సమస్యాత్మక గ్రామాల్లో మరోసారి గ్రామసభలు నిర్వహించి, అర్హులను గుర్తించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని జల్లేపల్లి, హైదర్‌సాయిపేట, జోగులపాడు గ్రామాల రైతులు ప్రస్తావించగా.. అర్హులందరికీ అమలవుతుందని మంత్రి హామీ ఇచ్చారు. టీఎస్‌ఐడీసీ ఛైర్మన్ మువ్వా విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

## హిందువులు ఆధ్యాత్మికతతో భక్తి భావాలను పెంపొందించుకొని దేవాలయాలను కాపాడుకోవాలి

**సనాతన హిందు దేవాలయాల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు దేవరకొండ నర్సింహ చారి**

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- హిందువులు ఆధ్యాత్మికతతో భక్తి భావాలను పెంపొందించుకొని దేవాలయాలను కాపాడుకోవాలని,సనాతన హిందు దేవాలయాల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు దేవరకొండ నర్సింహ చారి అన్నారు. సనాతన హిందు దేవాలయాల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు దేవరకొండ నర్సింహ చారి ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ,పరిసర ప్రాంతా ఆలాయకమిటీలకు ఘనంగా సన్మానించామన్నారు. ఈ సందర్భంగాఎస్ వి కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు దేవరకొండ నర్సింహ చారి మాట్లాడుతూ భక్తి భావాలను ఆధ్యాత్మికత చాటడానికి కేంద్రాలుగా ఉన్న ఆలయాలను అభివృద్ధి చేస్తు అన్న ప్రసాద వితరణ, భక్తి సంకీర్తన ఎన్నో విధాలైన పూజలు చేస్తు ముందుకు పోతున్న ఆలయ కమిటీ ధర్మకర్తలను సన్మానించటం చాలా ఆనందంగా ఉందని అన్ని ఆలయ ఆలయ కమిటీలు ఒకే వేదికపై కి రావడం అభినందనీయం అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పోల శ్రీనివాస్ గుప్తా, దొనకొండ రాములు, సుర్వి శ్రీనివాస్ గౌడ్, కాలే ర్ వినోద్ కుమార్,రత్నపురం శ్రీశైలం, నాయిని కృష్ణ,కొల్లూరి రాజు, కందికొండ సహదేవ్, చింతకింది కృష్ణ మూర్తి,బచ్చు శ్రీనివాస్,సాధు ఉపేందర్, దాసోజు విశ్వరుఫ్, సరగడ వెంకటేశ్, మచ్చ నర్సింహ గౌడ్,పాచ్లోడియా సురేశ్ చందు జడల మల్లికార్జున్ గౌడ్,నామోజు రాజు, దూసరి శేఖర్, నేమూరి అశోక్ గౌడ్,తాడేం రాజశేఖర్, గౌలికర్ కిషన్ జి నేమూరి ఆశోక్ పాలకుర్తీ వేణుమాధవ్ రాళ్లబండి కృష్ణాచారి మణికుమార్ గౌడ్ కానుగంటి ప్రేమ్ కుమార్ దర్గాయి సతీష్ ఎదగని సంతోష్ పిసికి సంతోష్ శశి నరేష్ లు పాల్గొని సమిష్టిగా సనాతన ధర్మం కోసం పని చేయాలని పిలుపు నిచ్చారు.



# రూ.91,500 కోట్ల ఒప్పందాలు

(మొదటి పేజీ తరువాయి)

అదనంగా 17 వేల ఉద్యోగాలు కల్పించనున్నట్లు ఇన్ఫోసిస్ ప్రణాళికలో స్పష్టం చేసింది. అందుకు అనుగుణంగా అక్కడున్న సదుపాయాలను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు ఇన్ఫోసిస్ సీఎఫ్ఓ జయేశ్ సంఘ్రాజ్కా గురువారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో సమావేశమయ్యారు. అనంతరం ఈ ప్రకటన విడుదల చేశారు. “ఈ ఒప్పందంలో భాగంగా మొదటి దశలో ఇన్ఫోసిస్ రూ.750 కోట్ల పెట్టుబడితో కొత్త ఐటీ భవనాల నిర్మాణం చేపడుతుంది. వచ్చే రెండు మూడేళ్లలో ఈ నిర్మాణం పూర్తవుతుంది. ఈ కొత్త సెంటర్ దేశంలో ప్రముఖ ఐటీ గమ్యస్థానంగా తెలంగాణ ప్రతిష్ఠను మరింత పెంచుతుంది. ఇప్పటికే ఇన్ఫోసిస్ హైదరాబాద్‌లో దాదాపు 35,000 మంది ఉద్యోగులున్నారు” అని జయేశ్ సంఘ్రాజ్కా తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను వృద్ధి చేసే లక్ష్యంతో అన్ని రంగాల్లో ప్రముఖ సంస్థలు, పారిశ్రామిక దిగ్గజాలకు ప్రభుత్వం తగినంత మద్దతు ఇస్తోందని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు.

### గోపన్‌పల్లిలో విప్రో కొత్త క్యాంపస్

ప్రఖ్యాత సంస్థ ‘విప్రో’ హైదరాబాద్‌లో తమ క్యాంపస్‌ను విస్తరించనున్నట్లు ప్రకటించింది. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని గోపన్‌పల్లిలో కొత్తగా మరో ఐటీ సెంటర్ నెలకొల్పనుంది. దీంతో 5000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు దావోస్‌లో విప్రో ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ రిషద్ ప్రేమ్‌జీతో సమావేశమయ్యారు. అనంతరం ఈ కీలక ప్రకటన విడుదల చేశారు. “హైదరాబాద్‌లో ఐటీ రంగం వృద్ధిలో విప్రో కీలక భాగస్వామి. ఆ సంస్థ క్యాంపస్ విస్తరణతో రాష్ట్రంలో సాంకేతిక రంగం మరింత వృద్ధి చెందనుంది. ఐటీ రంగంలో ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి. కొత్త ఐటీ సెంటర్ రాబోయే రెండు, మూడేళ్లలో పూర్తవుతుంది. ప్రభుత్వంతో విప్రో చేసుకున్న ఒప్పందంతో ప్రపంచ ఐటీ పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణ ఖ్యాతి మరింత బలోపేతమవుతుంది. విప్రో లాంటి పేరొందిన సంస్థలకు తగిన మద్దతు ఇచ్చేందుకు, వ్యాపారాలకు అనువైన వాతావరణం కల్పించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది” అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు, అవకాశాలు సృష్టించడానికి తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి ఉత్సాహంగా ఉందని రిషద్ ప్రేమ్‌జీ అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని మంత్రి శ్రీధర్‌బాబు విప్రోను ఆహ్వానించారు.

### అమెజాన్‌తో భారీ ఒప్పందం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్



ప్రతినిధి బృందం దావోస్‌లో ‘అమెజాన్’ కంపెనీతో అతి పెద్ద పెట్టుబడి ఒప్పందాన్ని కుదుర్చుకుంది. హైదరాబాద్‌లో డేటా సెంటర్లలో రూ.60 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు అమెజాన్ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు తదితరులు గురువారం అమెజాన్ వెబ్ సర్వీసెస్ గ్లోబల్ పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ మైఖేల్ పున్‌కేతో భేటీ అయ్యారు. కొత్తగా చేపట్టే విస్తరణ ప్రణాళికలకు అవసరమైన భూమిని కేటాయించాలని అమెజాన్ విన్నవించగా.. సర్కారు అంగీకరించింది. అమెజాన్ వంటి ప్రపంచ దిగ్గజ కంపెనీలు గతంలో ఎన్నడూ లేని విధంగా మన రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు ముందుకు రావడం ఆనందంగా ఉందని రేవంత్‌రెడ్డి అన్నారు. ‘తెలంగాణ రైజింగ్ విజన్’తో ప్రజాప్రభుత్వం ఏడాదిగా చేపట్టిన ప్రయత్నాలు ఫలించాయన్నారు. ఈ ఒప్పందంతో హైదరాబాద్ దేశంలో డేటా సెంటర్ల కేంద్రంగా తిరుగులేని గుర్తింపు సాధిస్తుందని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఏఐ ఆధారిత క్లౌడ్ సేవల వృద్ధికి ఈ డేటా సెంటర్లు కీలకంగా మారనున్నాయి. తెలంగాణలో తన క్లౌడ్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి 2030 నాటికి 4.4 బిలియన్ డాలర్ల పెట్టుబడులను అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఇప్పటికే ప్రకటించింది. ఒక బిలియన్ డాలర్లతో రాష్ట్రంలో మూడు సెంటర్లను గతంలో అభివృద్ధి చేసింది.

### ఎక్లాట్ హెల్త్ కొత్త ప్రాంగణం

ఆరోగ్య సంరక్షణలో ప్రపంచంలో పేరొందిన ‘ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్’ రాష్ట్రంలో మరో కార్యాలయం ఏర్పాటు చేయనుంది. దాదాపు 800 మంది ఉద్యోగులకు సదుపాయం ఉండేలా దీన్ని నెలకొల్పుతుంది. ఏప్రిల్ 2025 నాటికి ఇది పని చేయటం ప్రారంభిస్తుంది. దావోస్‌లో మంత్రి శ్రీధర్‌బాబు, అధికారులు గురువారం ఎక్లాట్ కంపెనీ సీఈవో కార్తీక్ పోల్సానితో సమావేశమయ్యారు. హెల్త్ కేర్ రంగంలో అమెరికాలోనే అతి పెద్ద వ్యవస్థ ఉన్న ఈ కంపెనీ తమ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలను అందించేందుకు ఇక్కడ అదనంగా ఉద్యోగ నియామకాలు చేపట్టనుంది. రెవెన్యూ, డేటా అనలిటిక్స్, ఏఐ ఆధారిత క్లినికల్ డాక్యుమెంటేషన్ సొల్యూషన్స్‌లో ఈ కంపెనీకి ప్రత్యేక గుర్తింపు ఉంది. వాషింగ్టన్ డీసీలో ప్రధాన కార్యాలయం ఉన్న ఎక్లాట్ హెల్త్ ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 3,000 మందికి పైగా నిపుణులను నియమించింది. హైదరాబాద్‌లో ఇప్పటికే ఉన్న రెండు ఆఫీసుల్లో 2,000 మందికిపైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ప్రోత్సాహకరంగా ఉన్నాయని కార్తీక్ పోల్సాని తెలిపారు. అత్యాధునిక సాంకేతికత, ఆరోగ్య సంరక్షణ కంపెనీలను ఆకర్షించడంలో తెలంగాణ ముందంజలో ఉందని మంత్రి శ్రీధర్‌బాబు ధీమా వ్యక్తం చేశారు.

### సుగంధ ద్రవ్యాల ఎక్స్‌లెన్స్ సెంటర్

తెలంగాణలో సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి ఎక్స్‌లెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి ‘సుహానా మసాలా’, ‘ఏకో ఫ్యాక్టరీ ఫౌండేషన్’ సంయుక్తంగా రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకున్నాయి. సంగారెడ్డిలో ప్రస్తుతం ఉన్న సుహానా ప్లాంట్ పక్కనే కొత్తగా ఎక్స్‌లెన్స్ సెంటర్‌ను నెలకొల్పుతారు. దావోస్‌లో సుహానా డైరెక్టర్ ఆనంద్ చోర్డియా మంత్రి శ్రీధర్‌బాబుతో సమావేశమయ్యారు. రాబోయే రెండు, మూడేళ్లలో ఈ సెంటర్ ద్వారా 25 వేల నుంచి 30 వేల మంది రైతులకు శిక్షణ ఇస్తారు. ప్రభుత్వ సహకారంతో సుగంధ ద్రవ్యాల ఉత్పత్తిలో తెలంగాణను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లేందుకు తాము కట్టుబడి ఉన్నామని సుహానా ప్రతినిధులు తెలిపారు.



## రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం.. రైతులు బాగుంటే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి

**:- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు**

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని, రైతులు బాగుంటే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు.గురువారం వలిగొండ మండలకేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ లో నిర్వహించిన వ్యవసాయ మార్కెట్ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం లు పాల్గొని ఆయనకు కోలాట బృందం మహిళలు,బోనాలు,లంబాడ నృత్యాలు, డప్పు వాయిద్యాలతో ఘనంగా గజ మాలతో స్వాగతం పలికికారు.మెయిన్ రోడ్డు నుండి ఫంక్షన్ హాలు వరకు భారీ ర్యాలీతో ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. సమావేశంలో నూతన పాలకండలి సభ్యులు ఛైర్మెన్ భూక్యా భీమా నాయక్,వైస్ ఛైర్మన్ సింగిరెడ్డి మల్లారెడ్డి, సభ్యులు గుండు దానయ్య, జక్క దామోదర్ రెడ్డి, రాచమల్ల తిరుపతయ్య, జూకంటి శివమ్మా, ఉక్కుర్తి చెంద్రయ్య, బోయిని యాదయ్య,గజ్జెనపెల్లి నరేందర్ రెడ్డి, ది%శీ%డిగల్ల సత్తయ్య, కర్నాటి లింగ స్వామి, పెద్దగోని వెంకటేశం, తౌటం నరహరి, నాగెల్లి కృష్ణ మూర్తి, చిట్టెడి వెంకట్రాం రెడ్డి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయించి మంత్రి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిదంగా రైతులకు 2 లక్షల రుణమాఫీకి చేయడం జరిగిందన్నారు , ఈ ప్రాంత సాగు నీటి కాలువలకు 500 కోట్ల నిధులు మంజూరు చేశారని,రైతు బంధు కింద 7625 కోట్ల నిధులు రైతులకు అందజేశారని, రైతులకు సబ్సీడీ కింద వ్యవసాయ పరికరాలు అందజేయాలని 1000 కోట్ల నిధులు విడుదల చేశారని,ఈ ప్రాంత రైతులకు ధాన్యాన్ని నిల్వ చేసుకోవడానికి మార్కెట్లలో గోదాముల నిర్మాణానికి 2 కోట్ల నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగులు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి 3 రోజులలో రైతుల ఖాతాలలో డబ్బులు జమచేసామని, సన్నదాన్యానికి క్వింటాలుకు మద్దతు ధరతో పాటు 500 బోనస్ కూడా అందజేసామని అన్నారు.రైతులు వ్యవసాయ భూములలో ఆయిల్ ఫామ్ లు సాగుచేసుకొనిఆర్థికంగాఎదుగాలని సూచించారు. ఈ నెల 26 న రైతు భరోసా,ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు,భూమిలేని రైతు కూలీలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేల రూపాయల సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందజేస్తామని అన్నారు. లబ్ధిదారులకు రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు .

రైతులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం అని అన్నారు. భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతు రైతులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని, రైతులకు సాగు నీటి ఎద్దడి తీర్చడానికి ఈ ప్రాంత సాగు నీటి కాల్వలు బునాదిగాని కాల్వ కు 269 కోట్లు, పిలాయిపల్లి కాల్వకు , ధర్మారెడ్డి పల్లె కాల్వకు నిధులు ఇవ్వడం జరిగింది అన్నారు. అభివృచేసి రైతులకు పూర్తి స్థాయిలో సాగు నీరు అందిస్తామని అన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని ఈ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి మంత్రి కోమటిరెడ్డి సహకారంతో బిటి రోడ్లు మ%శీ% జూరు చేయించానని, సంగెం వద్ద శిథిలావస్థలో ఉన్న మూసి వంతెన ను నూతన వంతెన మంజూరు చేశారని, మూసి ప్రక్షాళనకై వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి మూసి వద్ద గల భీమా లింగానికి వలయా నిర్మాణానికి 2 కోట్ల నిధులు మంజూరు చేశారని, భువనగిరి ఈ ప్రాంతం లోని రైతులకు మూసి ద్వారా వచ్చే కలుషిత నీటితో ఏర్పడే సమస్యల పరిష్కారానికి మూసి ప్రక్షాళన చేపట్టి గోదావరి జలాలు అందించడానికి కృషి చేస్తానని అన్నారు.సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు వంటి అనేక సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించడంజరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం జిల్లా గ్రంధాలయ ఛైర్మెన్ ఆవేజ్ చిస్తీ, జెడ్పి సీఈవో శోభారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు జిల్లా యంత్రాంగం విశేషంగా కృషి

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు జిల్లా యంత్రాంగం విశేషంగా కృషి చేస్తుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.గురువారం రోజు వలిగొండ మండలం లోని నాతళ్లగూడెం, రామన్నపేట మండలంలోని సిరిపురం గ్రామం, సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మూడవ రోజు కొనసాగుతోన్న ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26న ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్ల వంటి నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించనున్న నేపథ్యంలో ప్రజాపాలన గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగిందని, అర్హులకు ఈ పథకాల కింద సహాయం అందించాలనేది ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సంవత్సరానికి రూ.12,000 వేల రూపాయల చొప్పున అందించడం జరుగుతుందని తెలిపారు.ఉపాధి హామీ పథకంలో నమోదు చేయబడి, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన గుంట భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు. ప్రజా పాలన గ్రామ సభ లో అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూమికి ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని అన్నారు. కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం, అలాగే కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం లేదా తొలగించడం జరగలేదని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులను జారీ చేయడాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు.ప్రభుత్వ మార్గదర్శకాల అనుగుణంగా కొత్త దరఖాస్తులు గ్రామ సభ లో కూడా దరఖాస్తులను సమర్పించవచ్చని, ఆయా దరఖాస్తులను పరిశీలించి, అర్హులకు ప్రయోజనం చేకూరుస్తామని భరోసా కల్పించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం అధిక ప్రాధాన్యతనిస్తూ ఇల్లు నిర్మించుకునేందుకు 5 లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుంది అన్నారు.

# సీఎం ఫోటో పెట్టని ఎమ్మెల్యే మాకొద్దు..

- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలి
- పటాన్ చెరు లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం.
- మహిపాల్ రెడ్డి డౌన్ డౌన్, గో బ్యాక్, సేవ్ కాంగ్రెస్ నినాదాలతో నిరసన చేపట్టిన కాంగ్రెస్ శ్రేణులు.
- పటాన్ చెరులో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తున్నాడంటూ ఆవేదన.
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేసీఆర్ ఫోటో తీసేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో పెట్టిన కాంగ్రెస్ కార్యకర్తలు.
- పటాన్ చెరు జాతీయ రహదారిపై కాంగ్రెస్ శ్రేణుల నిరసన



వాయిస్ టుడే న్యూస్ పటాన్‌చెరు : పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆందోళన చేపట్టారు. ఇటీవల బొల్లారం మున్సిపాలిటీలో జరిగిన సంఘటనను నిరసిస్తూ, నిఖార్సైన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నిరసనకు దిగారు. ఎమ్మెల్యేను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరుతూ పటాన్ చెరు పట్టణంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతీయ రహదారిపై బైఠాయించి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి డౌన్ డౌన్.. సేవ్ కాంగ్రెస్ అంటూ కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పట్టించుకోవడం లేదని, అన్నింటిలో బీఆర్ఎస్ నాయకులను ప్రాధాన్యత ఇస్తున్నాడని ఆరోపంచారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో పెట్టాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. కార్యాలయంలో దూసుకెళ్తున్న కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. అయినప్పటికీ పలువురు కార్యకర్తలు లోపలికి వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోను పెట్టారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రజాపతినిధులు, నాయకులను నిర్లక్ష్యం చేస్తూ కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం సైతం ఇవ్వకుండా బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులతో కార్యక్రమాలు చేపడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన మహిపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి ఫోటో ఎందుకు పెట్టడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల బొల్లారం మున్సిపాలిటీలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. పనులు పూర్తికాకముందే హడావుడి చేసి ప్రారంభోత్సవాలు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉంటూ పార్టీ అసలైన నాయకులు, కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వెంటనే చర్యలు చేపట్టాలన్నారు.



## బీసీ ఉద్యమ బలోపేతానికి మేదావులు ముందుకు రావాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

హైదారాబాద్:- జనవరి 23బీ( వాయిస్ టూ డే): బీసీ ఉద్యమ బలోపేతానికి మేదావులు, ఉద్యోగులు ముందుకు రావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. గురువారం కాచిగూడ అభినందన్ గ్రాండ్లో చెరుకు మణికంఠ అధ్యక్షతన జరిగిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర స్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. అవినీతికి వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని ఆయన అన్నారు. ప్రస్తుత సమాజంలో స్వచ్ఛమైన పాలన కోసం యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన సూచించారు. విద్యార్థులకు, యువతకు రాజకీయాల పట్ల అవగాహన కల్పించేందుకు కళాశాల స్థాయిలో ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని అన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా ప్రతి బీసీ కుటుంబానికి రూ.10లక్షల సబ్సిడీ రుణాలు ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం ఉన్న 12 కుల ఫెడరేషన్లను కార్పొరేషన్లుగా మార్చాలని, ఇప్పటివరకు ఏర్పాటు చేసిన ప్రతి కార్పొరేషన్కు చైర్మన్, పాలక మండలిలను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో బీసీ కార్పొరేషన్కు సబ్సిడీ రుణాల కోసం రూ.4వేల కోట్లు కేటాయించాలన్నారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా చెరుకు మణికంఠను నియమిస్తూ ఆర్.కృష్ణయ్య నియామకపు పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నేతలు నీల వెంకటేష్, వేముల రామకృష్ణ, తంగెళ్ళముడి నందగోపాల్, జి.అంజి, గొరిగె మల్లేష్, రాజునేత, రాందేవ్ మోదీ, భాస్కర్, రఘుపతి, ప్రవీణ్, నిఖిల్ పటేల్, రవియాదవ్, బాలయ్య, వెంకటేష్, హరితిలక్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీలో స్థానం లేదు

**ఎమ్మెల్యే జిఎంఆర్ రాకతో పటాన్చెరులో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడింది..**

**పార్టీ ఇచ్చిన ప్రతి ఆదేశాన్ని పాటించాడు..**

**ఐఎన్టీయూసీ సంగారెడ్డి జిల్లా పటన్ చేరు అధ్యక్షుడు కోల్కురి నరసింహారెడ్డి**



పటాన్‌చెరు: శతాబ్దాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీలో వ్యక్తిగత రాజకీయాలకు చోటు లేదని.. పార్టీ అధిష్టానం నిర్ణయాలకు నడుచుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని.. అధిష్టానం సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయం పై దాడులు చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ పటాన్చెరు పట్టణ అధ్యక్షులు, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు కోలుకూరి నరసింహారెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం పటాన్చెరులో ఆయన మాట్లాడుతూ.. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో నియోజకవర్గంలో పార్టీ మరింత బలపడిందని అన్నారు. పార్టీలో చేరినప్పటి నుండి నేటి వరకు సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు చిన్న ప్రతి పిలుపులో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొని జయప్రదం చేశారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి పుటీన రోజు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సిఎల్పి నాయకుడు పి జనార్ధన్ రెడ్డి కి నివాళులు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో సైతం కాంగ్రెస్ పార్టీ జిన్నారం గుమ్మడి దల నాయకులు సమాచారం అందించి వారితోనే పాల్గొన్నారని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గంలోని కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే జిఎంఆర్ పార్టీలో చేరడానికి జీర్ణించుకోకుండా అసమ్మతి రాజకీయాలు చేస్తూ కార్యకర్తలను బలి చేయడం సరికాదని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యాం రావు మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ మాజీ డైరెక్టర్ ప్రమోద్ ఆతిక్ మాజీ ఎంపీటీసీ వెంకటేష్ యూసఫ్ తదితరులు పాల్గొన్నారు

# శిఖండి రాజకీయాలు మానుకో..

ప్రజాస్వామ్యంలో వ్యక్తిగత దాడులకు తావులేదు

రెండుసార్లు ప్రజలు చీకొట్టిన బుద్ధి రాలేదా కాటా..

దమ్ముంటే నేరుగా ఎదుర్కో..

గోడల మీద కాదు.. గుండెల్లో ఉండాలి..

పటాన్చెరు ప్రజల అభివృద్ధి నా ప్రధాన ఎజెండా..


కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట, బలోపేతం చేసేందుకే మా ప్రణాళికలు..

తీరు మార్చుకోకుంటే తీవ్ర పరిణామాలు..

పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేస్తాం..

ఘటనలో పాల్గొన్న ప్రతి ఒక్కరిపై కేసులు నమోదు కావాల్సిందే..

పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



వాయిస్ టుడే న్యూస్ (పటాన్‌చెరు): ప్రజలు రెండుసార్లు చీకొట్టిన.. బుద్ధి మారకుండా తిరిగి నియోజకవర్గంలో శిఖండి రాజకీయాలు చేస్తూ వ్యక్తిగత దాడులకు పాల్పడడం మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ కు సూచించారు. గురువారం పటాన్చెరువు పట్టణంలోని క్యాంపు కార్యాలయం పై కాటా శ్రీనివాస్ గౌడ్ వర్గానికి సంబంధించిన వ్యక్తులు దాడి ఘటనను నిరసిస్తూ ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ మాట్లాడారు. ఎమ్మెల్యే నివాసం ఉండే క్యాంపు కార్యాలయం పై కార్యకర్తలను రెచ్చగొట్టి దాడులకు దిగడం ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదం లాంటిదన్నారు. పటాన్చెరు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో మూడుసార్లు గెలిచి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా ప్రజల హృదయాలను గెలుచుకోవడం జరిగిందని తెలిపారు. కాటా శ్రీనివాస్ గౌడ్ కి అమీన్పూర్ సర్పంచ్ గా ప్రజలు అవకాశం అందిస్తే నిధులు పక్క దారి పట్టించి జైలు పాలు కావడంతోపాటు.. రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి దారుణ ఓటమికి గురైన వ్యక్తులు నేడు తనపై వ్యాఖ్యలు చేయడం సిగ్గుగా ఉందన్నారు.

తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి నీచ రాజకీయాలను చూడలేదన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రోటోకాల్ ప్రకారం మాత్రమే ఆహ్వానాలు అందజేశారు తప్ప.. పార్టీలకు అనుగుణంగా నిర్వహించడం జరుగుతుందా అని ప్రశ్నించారు. తమ కార్యకర్తలు ప్రతిఘటిస్తే పరిస్థితులు ఎలా ఉండేవని ప్రశ్నించారు. తన కార్యకర్తలు తమ మీద ఒత్తిడి చేసిన నేను వాళ్ళను కంట్రోల్ చేసుకుంటూ అక్కడికి ఎవరిని రాకుండా ఎలాంటి హింస వాతావరణం చోటు చేసుకోకుండా నియంత్రించానని వెల్లడించారు. ఇలాంటి దాడుల సంస్కృతి పటాన్ చెరు ప్రాంతంలో ఇప్పటివరకు లేదని తమ ఓపికను పరీక్షిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృత్తం చేస్తే చూస్తూ ఊరుకోబోమని అందుకు తగ్గ మూల్యం చెల్లిస్తామని తీవ్రంగా రియాక్టయ్యారు. క్యాంపు ఆఫీసు పై దాడి చేసిన దుండగులపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని వారి పై కేసు లు నమోదు చేసి జైలుకు పంపాలని పోలీసులను డిమాండ్ చేశారు. ఈ ఘటన పై ఇప్పటికే ఐ జి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి సైతం ఫిర్యాదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..




## సౌత్ సెంట్రల్ రైల్వేతో బ్యాంక్ ఆఫ్ బరోడా ఎంఓయూ

### వ్యక్తిగత ప్రమాద బీమా కవర్, జీతం పొందే సిబ్బంది, పెన్షనర్లకు రిటైల్ రుణాలపై ప్రత్యేక ఆఫర్లు

హిమాయత్ నగర్, జనవరి 23 ( వాయిస్ టుడే): దేశంలోని ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా, బరోడా ప్రభుత్వ జీతం ప్యాకేజీ కోసం సికింద్రాబాద్‌లోని సౌత్ సెంట్రల్ రైల్వే(ఎస్.సీ.ఆర్)తో ఒక అవగాహన ఒప్పందం(ఎంఓయూ)పై సంతకం చేసినట్లు ప్రకటించింది. ఎంఓయూ యొక్క ప్రయోజనాలు ఎస్.సీ.ఆర్ పరిధిలోకి వచ్చే 6 రాష్ట్రాలకు అందజేయ బడతాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, మధ్య ప్రదేశ్, తమిళనాడు. మెరుగైన ఉచిత సమగ్ర వ్యక్తిగత ప్రమాద బీమా కవర్(పిఎఐ), ఉచిత హాస్పికాష్ సౌకర్యం, రిటైల్ రుణాలపై ప్రత్యేక ఆఫర్లు, డెబిట్, క్రెడిట్ కార్డులు, అనేక ఇతర ప్రయోజనాలతో సహా ప్రత్యేక ప్రయోజనాలను ఎంఓయూ కవర్ చేస్తుంది. ఈ ప్యాకేజీ ఆడపిల్లల వివాహం(18-25) తిరిగి చెల్లింపు, ఉన్నత విద్య కవర్, దిగుమతి చేసుకున్న మందుల రవాణా వంటి వ్యక్తిగత ప్రమాద బీమాతో యాడ్ ఆన్ కవర్‌ను కూడా అందిస్తుంది. ఐఆర్‌పిఎస్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ జి.ఆర్.ఎస్ రావు, ఐఆర్‌పిఎస్ డిప్యూటీ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ జయ శంకర్ చౌహాన్, బ్యాంక్ ఆఫ్ బరోడా జనరల్ మేనేజర్, జోనల్ హెడ్ రితేష్ కుమార్, బ్యాంక్ ఆఫ్ బరోడా డిజిఎం ఎంవిఎస్ సుధాకర్, బ్యాంక్ ఆఫ్ బరోడా ఎజిఎం అభిషేక్ భారతి సమక్షంలో ఎంఓయుపై సంతకం చేశారు. దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగులకు అందిస్తున్న ప్రయోజనాల ప్యాకేజీలో ముఖ్యమైనది విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణం సంభవించినప్పుడు రూ.1.25 కోట్ల వరకు వ్యక్తిగత ప్రమాద బీమా, రూ.100 లక్షల వరకు ఆఫ్ డ్యూటీ, రూ.10.00 లక్షల గ్రూప్ టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ సౌకర్యం. ఈ ప్యాకేజీని 70 సంవత్సరాల వయస్సు వరకు పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కూడా విస్తరించ బడుతుంది, బరోడా ప్రభుత్వ ఉద్యోగి జీతం ఖాతా ద్వారా పెన్షన్‌ను బదిలీ చేయడం జరుగుతుంది. బ్యాంకు మార్గదర్శకాల ప్రకారం ఈ సౌకర్యం పొడిగించ బడుతుంది.


## శేరిలింగంపల్లి మండల పరిధిలో అక్రమంగా నిర్వహిస్తున్న జూనియర్ కాలేజీలపై చర్య తీసుకోవాలి

### రంగారెడ్డి జిల్లా డిఐఈఓ వెంక్య నాయక్ వినతి పత్రం అందజేత



శేరిలింగంపల్లి, జనవరి 23(వాయిస్ టుడే): శేరిలింగంపల్లి మండల ప్రాంతంలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న జూనియర్ కాలేజీలకు ఇంటర్మీడియట్ విద్యా మండలి నుండి ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నారని ఏఐఎఫ్డీఎస్ గ్రేటర్ హైదరాబాద్ కమిటీ కన్వీనర్ శ్రీకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈమేరకు చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా అధ్యక్షులు పల్లె మురళి తో కలిసి రంగారెడ్డి జిల్లా డిఐఈఓకు వెంక్య నాయక్ వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మొదట్లో తల్లిదండ్రులను మభ్యపెట్టి అడ్మిషన్స్ తీసుకొని క్లాసులు నిర్వహిస్తున్నారు కానీ పరీక్షలు దగ్గరికి వస్తున్న వేళ తల్లి తండ్రులను చదువుతున్న విద్యార్థులకు ఏ కాలేజీ నుండి హాల్ టికెట్ వస్తుందో తెలియదు అసలు హాల్ టికెట్ వస్తుందో లేదోనని ఆందోళన చెందుతున్నారు. ఇలా పర్మిషన్ లేకుండా నిర్వహిస్తున్న కాలేజీల వలన అటు తల్లిదండ్రులు ఇటు చదువుతున్న విద్యార్థులు అందరూ ఇక్కట్ల పాలవుతున్నారు. కాబట్టి ఇంటర్మీడియట్ విద్యా మండలి అధికారులు విద్యార్థులకు నష్టం జరగకుండా బాధ్యత వహించాలని అదేవిధంగా పర్మిషన్ లేకుండా నిర్వహిస్తున్న అన్ని జూనియర్ కాలేజీలపై చర్య తీసుకోవాలని కోరుతూ డిఐఈఓకు వెంక్య నాయక్ వినతి పత్రం అందజేశారు.

## మియాపూర్‌లో సినీ దర్శకుడు అదృశ్యం



శేరిలింగంపల్లి, జనవరి 23(వాయిస్ టుడే): మియాపూర్ లో నివాసం ఉండే ఓ సినీ దర్శకుడు అదృశ్యం అయిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలిసులు తెలిపిన వివరాల ప్రకారం. మియాపూర్ ఫ్రెండ్స్ కాలనీ యస్వీ హెచ్ ప్లాజాలో నివాసం ఉంటున్న ఓంరమేష్ కృష్ణ (46) సినీపరిశ్రమలో దర్శకుడిగా పనిచేస్తున్నారు. ఈ నెల 4వ తేదీ ఉదయం పని నిమిత్తం బయటకు వెళ్ళారు. అయితే అతను తిరిగి ఇంటికి రాలేదు. దీంతో అతని భార్య , కుటుంబ సభ్యులు అతని కోసం ఎంత వెతికినా అతని జాడ దొరకలేదు. అతని భార్య శ్రీదేవి మంగళవారం మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న పార్లమెంట్ ఇన్చార్జి సునీత మహేందర్ రెడ్డి

కూకట్‌పల్లి, జనవరి 23(వాయిస్ టుడే) కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం వందల మంది భక్తుల మధ్య అత్యంత వైభవోపేతంగా గురువారం ఆలయంలో జరిగింది. ఈ నేపథ్యంలో ఈపాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిధులుగా హాజరైన మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి సునీత మహేందర్ రెడ్డి, మరియు నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, ఆలయ కమిటీ చైర్మన్ తూము శ్రీహరి పటేల్, మరియు కమిటీ సభ్యులు తూము రేఖ, గురజాల నరేష్, ఠాకూర్ శిశుపాల్ సింగ్, పండుగ రాజు, వడ్ల వెంకటేష్, మెండి మైసయ్య యాదవ్ చేత ప్రమాణ స్వీకరణ చేయించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, మూసాపేట్ మాజీ సర్పంచ్ తూము శ్రీనివాస్ రావు, ఎ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, బ్లాక్ మహిళా అధ్యక్షురాళ్లు, డివిజన్ అధ్యక్షులు, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భక్తులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రజా సమస్యలు పరిష్కరించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తిని ప్రజాప్రతినిధులు

కూకట్ పల్లి, జనవరి 23(వాయిస్ టుడే) హైదరాబాద్ మహానగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తిని కలిసిన బీఆర్ఎస్ పార్టీ నగర మాజీ మంత్రులు తలసాని శ్రీనివాసయాదవ్, సబితా ఇంద్రా రెడ్డి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, వివేకానంద, రాజశేఖర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, గోపీనాథ్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, శంభీపూర్ రాజు తదితరులతో పాటు పలువురు కార్పొరేటర్లు కమిషనర్ను కలిశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మహానగరంలో ప్రజలు శానిటేషన్, వీధి దీపాలు, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కూడా జీహెచ్ఎంసీ అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై ప్రశ్నించారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన పనులను, కొంతమేర పూర్తి చేసిన పనులను కూడా ఈ ప్రభుత్వ హయాంలో చేపట్టకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రొటోకాల్ పాటించకపోవడంపై పిర్యాదు చేశారు. ప్రజా సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లిందుకు ఎన్ని సార్లు ఫోన్ చేసినా కమిషనర్ స్పందించలేదని పలువురు మండిపడ్డారు. ఇందిరమ్మ ఇండ్ల లు, రేషన్ కార్డులు తదితర సంక్షేమ పథకాలను అర్హుల జాబితా తయారీలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. అక్రమాలకు తావులేకుండా జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయిలో పరిశీలించి నిజమైన అర్హులను గుర్తించి వారికి అందజేయాలని కోరారు. అనంతరం కూకట్ పల్లి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు పెండింగ్ పనులపై ఇప్పటికే పలుమార్లు విన్నవించినా పరిష్కారానికి నోచుకోలేదనీ వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలంటూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో డివిజన్ల వారీగా కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, సబియా గౌసుద్దిన్, పగుడాల శిరీష బాబూరావు, మందడి శ్రీనివాసరావు, మహేశ్వరి శ్రీహరి, మాజీ కార్పొరేటర్లు పగడాల బాబు రావు,తూము శ్రవణ్ కుమార్ తదితరులు వినతి పత్రాలు అందజేశారు.



## ఫిబ్రవరి 2న జరిగే బీసీ భారీ బహిరంగ సభకు బీసీలను చైతన్య

### పరచేందుకే సైకిల్ యాత్ర

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వత సతీష్ కుమార్ పటేల్

కూకట్‌పల్లి, జనవరి 23(వాయిస్ టుడే) బీసీ ఆజాద్ సైకిల్ యాత్ర హుజరాబాద్ నుండి కమలాపూర్ వరకు చేరుకుంది బీసీ ఆజాద్ కన్వీనర్ సిద్దేశ్వర పటేల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వత సతీష్ కుమార్ పటేల్ అధ్యక్షతన యాత్ర సుమారు 143 కిలోమీటర్ల వరకు సాగుతుంది. ఫిబ్రవరి 2న జరిగే బీసీ భారీ బహిరంగ సభకు బీసీలను చైతన్యవంతులు చేయడం కోసం ఈ సైకిల్ యాత్ర చేస్తున్నట్టుగా పర్వత సతీష్ కుమార్ పటేల్ తెలిపారు. ఈ నేపథ్యంలో రానున్న స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించకపోతే 42 మందితో ఆమరల నిరాహార దీక్ష చేయడానికి సిద్ధమని సిద్దేశ్వర పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు టీం సభ్యులు అంబేద్కర్ ఆజాద్ సంఘం అధ్యక్షుడు కొంగర నరహరి మాదిగ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి కుంటి విజయకుమార్, రజక సంఘం నాయకులు చామర్తి కుమార్, కమలాపూర్ తీన్మార్ టీం సాగర్ ప్రవీణ్ కమలాపూర్ కు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చం ఇచ్చి విశ్రాంతిని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో బీసీ నాయకులు మార్కెట్ యార్డు వద్ద ప్రసంగాలతో బీసీ లను చైతన్య పరిచారు.



## నూతన ఆలయ కమిటీ పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం

### పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు

కూకట్‌పల్లి, జనవరి 23(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ నూతన ఆలయ కమిటీ పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా మూసాపేట్ మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు మరియు తూము శ్రవణ్ కుమార్ విచ్చేసి నూతన ఆలయ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, సప్పిడీ శ్రీనివాస్, భాస్కర్ రావు, సుశీల్ కుమార్ పాల్గొన్నారు.

## వాయిస్ టుడే దినపత్రికకు శుభాకాంక్షలు

హనుమకొండ, వాయిస్ టుడే: బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు, మాజీ ఛీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పత్రిక ప్రతినిధులు కటూకూరి కిషోర్, నీరుట్ల శ్రీహరి అధ్వరంలో వాయిస్ టుడే దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ను దాస్యం వినయ్ భాస్కర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ వాయిస్ టుడే దినపత్రిక యాజమాన్యానికి ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేయర్ మసూద్ రిజ్వానా, కార్పొరేటర్లు సోదా కిరణ్, సంకు నర్సింగ్, నాయకులు మహిమూద్, రాజేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## గత పదేళ్ళలో బీఆర్ఎస్ చేసిన మోసాలు చాలు..

# ప్రజలు కాంగ్రెస్ పాలనపై నమ్మకంతో ఉన్నారు

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి, జనవరి 23(వాయిస్ టుడే) నగరంలోని గాంధీ భవన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్ రావు, కేటీఆర్, కవితలు ప్రజలను రెచ్చగొడుతూ మాట్లాడ్తున్న వ్యాఖ్యలపై టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గ్రామ సభలలో పోలీసులు రాజ్యమేలుతున్నారని అంటున్న హరీష్ రావుకు సూటిగా ప్రశ్నిస్తున్నా మీ ముఖ్యమంత్రి పోలీసులు లేకుండా గ్రామ సభలకు వచ్చారా, అసలు మీరు ఏనాడైనా గ్రామ సభలకు పోలీసులు లేకుండా పోయారా, కేసీఆర్ ఏ రోజైనా మంత్రులతో సమీక్ష చేశారా అని ప్రశ్నించారు. ఏ మంత్రికి స్వేచ్ఛ లేకుండా పరిపాలన చేశారని, సిద్దిపేట జిల్లాకు కేసీఆర్, హరీష్ రావు లు ప్రాతినిధ్యం వహించారు. పదేళ్లలో మీరు ఎన్ని రేషన్ కార్డులు ఇచ్చారు, ఎన్ని ఇండ్లు ఇచ్చారు.. మాట్లాడటానికి సిగ్గుండాలన్నారు. మీరు రైతు బంధు పథకంలో భూస్వామ్యులకు, పెట్రోల్ బంకుకు, ఫంక్షన్ హాళ్లు, పార్కింగ్ స్థలాలను నిర్వహిస్తున్న భూములకు ఇచ్చారు. కంచే చేను మేసిన చందంగా బీఆర్ఎస్ కౌలు దారుడిని కిరాయిదారునిగా అభివర్ణించి కౌలు రైతులకు ఏమాత్రం



సహాయం అందకుండా చేసింది కేసీఆర్ సర్కారే అని దాంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రైతులను ఆత్మహత్యల వైపు పురి కొలిపినట్లు అయింది. మీ హాయంలో సుమారు 7వేల మంది రైతులు చనిపోయారన్నారు. మా ప్రజా ప్రభుత్వంలో 40 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. ఈ సంవత్సరం 45లక్షల ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని చెప్పారు. గ్రామ సభలో పేర్లు లేనివాళ్ళు మళ్ళీ అప్లై చేసుకోవాలని క్లియర్ గా చెప్పారని, కానీ హరీష్ రావు, కేటిఆర్, కవితలు ప్రజలను ఎందుకు రెచ్చగొడుతున్నారు. పదేండ్లు రేషన్ కార్డులు ఇవ్వలేరు కానీ ఇప్పుడు గ్రామాలల్లో లొల్లులు పెడుతున్నారు. రేషన్ కార్డుల నిరంతర ప్రక్రియ, లిస్టులో పేర్లు లేకుంటే మళ్లీ అప్లై చేసుకోండి అర్హులందరికీ ఇండ్లు ఇస్తాం అన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలో భాగంగా హైదరాబాద్ లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని తెలిపారు. హైదరాబాదును నెట్ జీరో సిటిగా, పర్యావరణ రహితంగా తీర్చిదిద్దాలనేది మా ప్రజా ప్రభుత్వం లక్ష్యం. సింగపూర్, దావోస్ పర్యటనలో 70 వేల కోట్లు పెట్టుబడులు తీసుకొస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి, రైసింగ్ టీమ్ కు శుభాకాంక్షలు తెలిపారు. దావోస్ లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికపై కొత్త రికార్డు నమోదు చేసిందని రూ. 56,300 కోట్లు దావోస్ లో ఒక్కరోజులోనే తెలంగాణకు రికార్డు స్థాయి పెట్టుబడులు ఒకే రోజు దిగ్గజ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుందన్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావుకు సూటిగా ప్రశ్నిస్తున్న హౌసింగ్ బోర్డ్ స్థలాలు కాంగ్రెస్ కబ్జాలు చేస్తుందని అంటున్నారు, హౌసింగ్ బోర్డు కాలనిలో అన్ని ప్రభుత్వ స్థలాల్లో వైన్ షాపులు పెట్టి అందరి దగ్గర డబ్బులు వసూలు చేసింది నిజం కాదా? త్వరలోనే ఎమ్మెల్యే కృష్ణారావు అవినీతి మీద ప్రజలు ధర్నా చేస్తారన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుందని, పదేళ్లలో మీరు చేసిన మోసాలిక చాలని, ప్రతి పేద కుటుంబాలందరికి కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుంది అన్నారు.

## వేలం పేరుతో ప్రజలను మోసం చేస్తున్న హౌసింగ్ బోర్డు

### రోడ్ల విస్తరణలో ప్లాట్లు పోయే ప్రమాదం ఉంది

### కొనుగోలుదారులూ జాగ్రత్త ఎంఎల్ఏ కృష్ణారావు హెచ్చరిక



కూకట్ పల్లిబీ జనవరి23(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో ప్లాట్ల వేలం పేరుతో ప్రజలను మోసం చేయద్దని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హౌసింగ్ బోర్డు అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా హౌసింగ్ బోర్డు అధికారులు ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారని, మున్సిపల్ చట్టాలను, మాస్టర్ ప్లాన్ లను పరిగణనలోకి తీసుకోకుండా ప్లాట్లను అమ్ముకుని సొమ్ముచేసుకోవడమే ధ్యేయంగా పనిచేయడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రధానంగా హైదరాబాద్ మాస్టర్ ప్లాన్ ప్రకారం కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ ఏడవ ఫేస్ నుంచి గోపాల్ నగర్ వైపు 200 ఫీట్లుగా నిర్ణయించిన రోడ్డుకు పక్కన ఉన్న 146 గజాలు, 78 (50) గజాల రెండు ప్లాట్ లకు 80 ఫీట్ల రోడ్డును చూపుతూ అమ్మకానికి పెట్టడం ద్వారా మోసం చేస్తున్నారని విమర్శించారు. అ రెండు ప్లాట్లను కొనుగోలు చేసేవారు రేపటి రోజున రోడ్డు విస్తరణలో ప్లాట్లు కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. అధికారులు మాత్రం రోడ్డులో ప్లాట్లు పోతే జీహెచ్ఎంసీ నష్ట పరిహారం కింద టీడీఆర్ ఇస్తారని చెపుతున్నారని, అలా చూసినా సరే ప్లాట్ కొన్న ధరకు టీడీఆర్ ధరను పోల్చితే పావు వంతు కూడా రాదని తెలిపారు. ప్రజలను మోసం చేయడమే లక్ష్యంగా హౌసింగ్ బోర్డు భూములను వేలం వేయడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. నిజానికి వేలానికి పెట్టిన 24 ప్లాట్లలో ఒకటి రెండు మినహా ఏ ఒక్క ప్లాట్ కూడా వాస్తు ప్రకారం చూసినా, స్థల విస్తీర్ణం ప్రకారం చూసినా, చివరకు ఇళ్ల నిర్మాణం కోసం జీహెచ్ఎంసీ అనుమతుల ప్రకారం చూసినా ఏ ఒకటి కూడా ఉపయోగపడదన్నారు. కూకట్ పల్లి ప్రాంతాలలోని ప్రజలు హౌసింగ్ బోర్డు భూములను కొనుగోలు చేసే ముందు అన్ని రకాలుగా పరిశీలించి ముందుకు సాగాలని సూచించారు. ఒక్కసారి కొనుగోలు చేసిన తరువాత హౌసింగ్ బోర్డు కానీ ఏ ఇతర ప్రభుత్వ సంస్థలు కానీ బాధ్యత వహించవచ్చని గుర్తించాలని తెలిపారు. నిజంగా నివాస యోగ్యమైన స్థలం ఉంటే కొనుగోలు చేయచ్చునని అందుకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. శుక్రవారం జరిగే వేలం ప్రక్రియలో పాల్గొనే ప్రజలు తప్పనిసరిగా ముందస్తుగా అన్ని పరిశీలించుకుని కొనుగోలు చేయాలని తెలిపారు.



వాయిస్ టుడే దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న విష్ణువర్ధన్ రెడ్డి, కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, మామిండ్ల రాజు, వాయిస్ టుడే దినపత్రిక ప్రతినిధి కటూకూరి కిషోర్, తదితరులు.

## బోడుప్పల్ 21వ డివిజన్లో ప్రజాపాలన సమావేశం

### అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి

### కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి



వాయిస్ టుడే న్యూస్, జనవరి 23 బోడుప్పల్ : తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ భూక్యా సుమన్ ఆధ్వర్యంలో ప్రజా పాలన వార్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి మరియు మున్సిపల్ అధికారులు పాల్గొని అర్హులైన వారి నుండి రేషన్ కార్డు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరు రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇల్లు కోసం మున్సిపల్ కార్యాలయంలో గాని,మీసేవ కేంద్రంలో గాని దరఖాస్తు చేసుకొని అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### అభివృద్ధిలో బోడుప్పల్ పరుగులు.

### 9.28 కోట్ల నిధులతో పనులు ప్రారంభించిన మేయర్ తోటకూర అజయ్ యాదవ్



వాయిస్ టుడే న్యూస్, జనవరి 23 బోడుప్పల్ : బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధిలో అగ్రగామిగా పరుగులు పెడుతుందని కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. ఈ మేరకు గురువారం నాడు కార్పొరేషన్ పరిధిలోని 1,2,3,4,6,7,9,25,26 డివిజన్లలో రూ.9.28. కోట్ల నిధులతో పలు రకాల అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ గా తనకు వచ్చిన తక్కువ సమయంలోనే అనుకున్న దానికంటే ఎక్కువ అభివృద్ధి చేసేందుకు కృషి చేశానని దానికి సహచర కార్పొరేటర్లు సహకారం, అధికారుల తోడ్పాటు మరువలేనిదని అన్నారు. బోడుప్పల్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు బృహత్తర ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, మున్సిపల్ కమీషనర్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి,కార్పొరేటర్లు బింగి జంగయ్య యాదవ్, కొత్త లక్ష్మి రవి గౌడ్, కొత్త చందర్ గౌడ్, కాటేపల్లి లత రాంచందర్ రెడ్డి, మోదుగు లావణ్య శేఖర్ రెడ్డి, జక్కా పద్మ రాములు, పొద్దుటూరి శోభరాణి వెంకటేష్ గుప్త, కంటెస్టెడ్ కార్పొరేటర్లు కుర్రి శివ శంకర్, కొత్త ప్రభాకర్ గౌడ్, హరినాథ్ రెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది కాలనీ అధ్యక్షులు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రజల కోసం కొట్లాడుతా ప్రజా ప్రభుత్వం మాది

### మూడోసారి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఎన్నికైన శ్రీలత బద్రూ నాయక్..!

వాయిస్ టుడే న్యూస్, జనవరి 23 మేడిపల్లి : గత ఐదు సంవత్సరాలు ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతూ భయపడకుండా ప్రజా నేతగా పోరాడుతున్న మహిళ నేత శ్రీలత భద్రూ నాయక్ మూడవసారి ఫిర్జాదీగూడా మున్సిపల్ కార్పొరేషన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఎన్నికయ్యారు. ఆమె ప్రజా సమస్యలపై చేస్తున్న పోరాటాన్ని ఆమెకున్న ధైర్యాన్ని చూసి తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షురాలు రాజనోల లక్ష్మి పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియామక పత్రాన్ని



అందజేశారు. ఈ సందర్భంగా శ్రీలత బద్రూ నాయక్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఆశీర్వాదంతో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర జంగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి సహకారంతో మరింత కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ప్రజా సమస్యలను పరిష్కరించడానికి తోడ్పాటు అందించిన పిర్ధాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అమర్ సింగ్ కి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకి,కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి కి, ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి కి కార్పొరేషన్ లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందరికీ, మహిళా నాయకులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో తీసుకెళ్లడానికి నాయకులు అందరితో కలిసి మరింత ముందుకు తీసుకెళ్తానని శ్రీలతభద్రునాయక్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# పిఆర్సి వెంటనే అమలు చేయాలి

## ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



వాయిస్ టుడే తొర్రూర్ జనవరి 23: పిఆర్సి ని వెంటనే అమలు చేయాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని నలంద పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి నాగ మల్లయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ పాల్గొన్నారు. ఈ సమావేశం లో నర్సిరెడ్డి మాట్లాడుతూ పిఆర్సి గడువు జులై 2023 కే ముగిసినందున పిఆర్సి నివేదిక తెప్పించుకొని ఉపాధ్యాయులకు, ఉద్యోగుల కు పిఆర్సి ని వెంటనే అమలు చేయాలని కోరారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ శాస్త్రీయంగా ఆలోచించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే విధంగా రిపోర్ట్ ఇవ్వాలని, ఈ కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని, గురుకులాల పాఠశాల సమయాన్ని శాస్త్రీయంగా రూపొందించాలని, కేజీబీవీ ఉపాధ్యాయునిలకు మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలని, సిపిఎస్ రద్దుపరిచి ఓల్డ్ పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా అధ్యక్షులు మురళి కృష్ణ మాట్లాడుతూ నర్సిరెడ్డి తనను ఎమ్మెల్సీగా గెలిపించిన ఉపాధ్యాయుల కోసం నిబద్ధతతో నిజాయితీగా నిక్కచ్చిగా వ్యవహరించి ఉపాధ్యాయుల సమస్యల సాధనలో శక్తివంచన లేకుండా కృషి చేశారని, తిరిగి మార్చిలో జరగబోయే ఎన్నికలలో మళ్లీ ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతోనే ఉపాధ్యాయులు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జనార్ధన చారి ,రమేష్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బిక్షపతి రిటైర్డ్ ఉపాధ్యాయులు నారాయణ మండలాల బాధ్యులు వెంకన్న, వెంకటేశ్వర్లు, రంజిత్, వంశీకృష్ణ, జనార్ధన్, పార్వతి, యాకయ్య, లింగరాజు, చైతన్య, జూనియర్ కాలేజ్ అధ్యాపకులు మల్లేశం అనిల్ సతీష్ రమేష్ శ్రీనివాస్ కేజీబీవీ ఉద్యోగులు సుమలత సబిత గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు నరేష్ ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు సోమేష్, బంధ్యాలు తదితరులు పాల్గొన్నారు.



## ఉర్సు కరీమాబాద్ దర్గా ఎంతో విశిష్టమైనది

### బీఆర్ఎస్ పార్టీ తరపున గిలాఫ్ సమర్పణ

### అల్లా ప్రార్థనతో అందరికి మంచి జరగాలి: దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ, వాయిస్ టుడే: ఉర్సు కరీమాబాద్ దర్గా ఎంతో విశిష్టమైనదని.. ప్రజలు కోరి మొక్కుతే కష్టాలు తీరుతాయనే విశ్వాసం ఉందని వినయ్ భాస్కర్ అన్నారు. "సయ్యద్ షా జలాలుద్దీన్ ఖాద్రి జమాలుల్ బహార్ (మశూక్ ఏ రబ్బాని – రహ్మతుల్లా అలై) కృప అందరిపై ఉండాలని ఆకాంక్షిస్తున్నట్టు మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు. ఉర్సు కరీమాబాద్ దర్గాకు బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయం నుంచి గురువారం సాయంత్రం వినయ్ భాస్కర్ గిలాఫ్ ను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన అందరికి 469 వ ఉర్స్ దర్గా ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తరపున, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా తరపున మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో సమర్పించినట్టు వినయ్ భాస్కర్ పేర్కొన్నారు. ఉర్సు ఉత్సవాల్లో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని ఇస్తోందని, ప్రతీ ఏడాది లాగే ఈ ఏడాది దర్గాకు గిలాఫ్ పార్టీ తరపున మరియు కేసీఆర్, కేటీఆర్ తరపున సమర్పిస్తున్నామని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో అన్ని మతాలకు సమప్రాధాన్యం ఇవ్వడం జరిగిందన్నారు. పీఠాధిపతి నవీద్ బాబా, ఉభేద్ బాబా లకు వినయ్ భాస్కర్ ధన్యవాదాలు తెలిపారు. అల్లా ప్రార్థనతో అందరికి మంచి జరగాలని ప్రార్థిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్, మైనారిటీ నాయకులు సోహెల్ షేక్ అబ్దుల్లా, గ్రేటర్ వరంగల్ డిప్యూటీ మేయర్ మసూద్ రిజ్వాన, బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.



## నేషనల్ హ్యూమన్ రైట్స్ క్యాలెండర్ను ఆవిష్కరించిన తెలంగాణా రాష్ట్ర రహణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

వాయిస్ టుడే తొర్రూర్ జనవరి 23 : గురువారం నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈరోజు మినిస్టర్ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతులు మీదుగా నేషనల్ హ్యూమన్ రైట్స్ 2025 నూతన సంత్సరాము క్యాలెండరు ఆవిష్కరణ చేయడం జరిగింది, సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్, మరియు టీం సభ్యులు వారి కార్యక్రమాలు సేవలు, మానవ హక్కుల గురించి ప్రజలకు విద్యార్థులకు తెలియజేయడము అభినందనీయం అని అన్నారు, ఈ కార్యక్రమం లో తెలంగాణా రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సోషల్ జస్టిస్ టీం సభ్యులు ఏ సంపత్ కుమార్, పాతపల్లి సాయిరాం, మలేష్, శివ, సయ్యద్ మహిమూద్ భాష, మహిబూబ్, వెంకటేష్, సంపత్ పాల్గొన్నారు.

## స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారిని గడగడలాడించిన నేతాజీ



వరంగల్ ( వాయిస్ టుడే ) జనవరి 23: ఏ వి వి జూనియర్ కళాశాల లో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడి మాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమము లో ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎస్ సంజీవ మాట్లాడుతూ నేతాజీ ఒక గొప్ప జాతీయవాది, పోరాటయోధుడు భారత స్వతంత్రం రావడం కోసం జాతీయ కాంగ్రెస్ లో చేరి పోరాటం సాగించి శాంతియుతంగా స్వాతంత్రం లభించదని గ్రహించి ఇండియన్ నేషనల్ ఆర్మీని ఆజాద్ హింద్ ఫౌజ్ ను సింగపూర్ లో స్థాపించి బ్రిటిష్ వారిపై పోరాటం సాగించినదని ఇందుకోసం మహిళా/నారిశక్తి శక్తిని కూడా ఏర్పాటు చేయడం జరిగిందనీ నేతాజీ అప్పట్లో యువతను మీరు మీ రక్తాన్ని నాకు ఇవ్వండి నీకు స్వతంత్రాన్ని ఇస్తా అనే స్లోగన్ తో ఎంతోమందిని మోటివేట్ చేసి స్వతంత్ర పోరాటంలో భాగస్వామ్యం చేసి బ్రిటిష్ వారిని గడగడలాడించినా యోధుడు, ధీరుడు, ప్రజ్ఞాశాలి మన నేతాజీ దేశానికి స్వతంత్రమే ముఖ్యమ దాని తర్వాతే ఏదైనా అని తాను ఇండియన్ సివిల్ సర్వీస్ లో ర్యాంకు సాధించి ఉన్నత పోస్టును కూడా వదులుకొని స్వతంత్రం కోసం పోరాడిన యోధుడు ఈరోజును వీరి జయంతిని జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉన్నదని అన్నారు . కోడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ నేతాజీ జీవితం నేటి యువతకు ,ప్రపంచ యువతకు కూడా ఒక ఆదర్శంగా నిలుస్తాడు ఎందుకంటే ఎందుకంటే స్వతంత్రం ఒకరు ఇచ్చేది కాదు అది తీసుకునేది అని జాతీయతా దేశము ముఖ్యము తర్వాతే ఏదైనా ఇప్పటి యువత లో దేశభక్తి లోపిస్తుందని అన్ని సమస్యలకు ఇదే కారణమని కావున దేశం, కోసం సమాజం కోసం సేవ చేయాలని ఆయన బాటలో యువత నడవాలని నడవాలని తద్వారా భారతదేశం అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ అనిత ,వై చండీశ్వర్, డాక్టర్ వి శ్రీధర్, డాక్టర్ గోపి, రమ్య, స్వప్న సీనియర్ వాలంటీర్లు దేవిశ్రీప్రసాద్, సాకేత్ ,చిరంజీవి ,నికిత ,రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అమలు

### ప్రతి లభిదారుడికి ఆరు కిలోల సన్న బియ్యం సరఫరా

### అర్హుల ఎంపిక నిరంతర ప్రక్రియ ప్రజలు ఆందోళన చెందవద్దు

### దరఖాస్తులు స్వీకరించుటకు చివరి తేదీ ఏమీ లేదు

### మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య

### మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్

వాయిస్ టుడే తొర్రూర్ జనవరి 23 : అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ అన్నారు గురువారం మూడోవార్డ్. ఏడో వార్డ్. 11వ వార్డు. 15వ వార్డులలో వార్డ్ సభలు నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా. రైతు భరోసా. ఇందిరమ్మ ఇండ్లు. రేషన్ కార్డు లు. లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు నిర్వహించామన్నారు. ఈ సభా కార్యక్రమానికి వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి. తూర్పాటి సంగీతా రవి. కర్నే నాగజ్యోతి నాగరాజు. కొలుపుల శంకర్ సమక్షంలో ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డులు ముసాయిదా జాబితాను చదివి వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు. సభల్లో ప్రభుత్వ సంకల్పం పథకాల వివరాలను ప్రజలకు తెలియజేసి అభిప్రాయాలను సేకరించారు కొత్తగా రేషన్ కార్డు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు అప్లై చేయని వారికి సభల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి అప్లికేషన్స్ ను స్వీకరించారు ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్ట స్వామి. ఆర్ఐ రాజయ్య. హెల్త్ అసిస్టెంట్ రాజు. సానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్. వార్డ్ ఆఫీసర్లు ముస్తఫా. మీనేష్ కుమార్. రాంబాయి. లావణ్య. పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 2న రాజకీయ యుద్ధభేరి సభ సక్సెస్ చేయాలి

### హాజరుకానున్న సీఎం స్టాలిన్, మాజీ సీఎం అఖిలేష్ యాదవ్

### బీసీ రాజకీయ యుద్ధభేరి పై ముదిరాజ్ ల సన్నాక సమావేశం

### బీసీ రాజకీయ యుద్ధభేరిపోస్టర్ ఆవిష్కరణ



హనుమకొండ, వాయిస్ టుడే: ఫిబ్రవరి 2వ తేదీన వరంగల్ ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ లో నిర్వహించే బీసీ రాజకీయ యుద్ధ భేరి సభ ను విజయవంతం చేయాలని బీసీ రాజకీయ జేఏసీ ఛైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ పిలుపునిచ్చారు. "హలో బిసి చలో వరంగల్.." అనే నినాదంతో ఫిబ్రవరి 2న జరిగే బీసీ రాజకీయ యుద్ధభేరికి సభకి తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మరియు ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ హాజరు కాబోతున్నారని తెలిపారు. గురువారం హనుమకొండలో ముదిరాజ్ అర్బన్ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, బయ్య స్వామి, పులి రజనీకాంత్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ముదిరాజ్ కులస్తుల తో బిసి రాజకీయ యుద్ధభేరి సన్నహాక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె బోయిన అశోక్ ముదిరాజ్, బీసీ నేత, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి, మాజీ కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముదిరాజ్ రాష్ట్ర కార్యదర్శి పల్లె బోయిన అశోక్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్ లకు అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎక్కువ జనాభా ఉన్న కులం ముదిరాజ్ కులం అన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ముదిరాజ్ బిడ్డలు పెద్ద ఎత్తున రాజకీయ యుద్ధభేరి సభకు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర అధ్యక్షులు మాదం రజనీ కుమార్, ప్రొఫెసర్ గడ్డం భాస్కర్, ముదిరాజ్ కులస్తులు కొంఢ మొగిలి, రాజ్ కుమార్, నీలం దుర్గేష్, చొప్పరి సోమయ్య, బూస మల్లేశం, జోరిక సాదయ్య, దేవేందర్ భూమేష్ , బీసీ సంఘ నాయకులు బుట్టి శ్యామ్ యాదవ్, గంగారం వేణుమాధవ్, పెద్ద ఎత్తున ముదిరాజు కులస్తులు పాల్గొన్నారు.

# వార్డుసభల ద్వారా పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు

## 42 వడివిజన్ వార్డుసభలో కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్




వరంగల్ (వాయిస్ టుడే) జనవరి 23: వార్డుసభల ద్వారా పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశ్యమని 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు.

గురువారం రోజున 42వ డివిజన్ రంగసాయిపేటలోని మహిళా స్వశక్తి భవన్లో కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అధ్యక్షతన ప్రజాపాలన వార్డుసభ జరిగినది. ఈ వార్డుసభలో కార్పొరేటర్ మరియు అధికారులు ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించినారు. ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డు లేక ఉన్న రేషన్ కార్డులో అదనపు కుటుంబ సభ్యుల వివరాలు నమోదు లేకపోవడం వలన ప్రజలు పడుతున్న ఇబ్బందులను గ్రహించి తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులను మరియు రేషన్ కార్డులు ఉన్న వారిలో అదనపు కుటుంబ సభ్యుల నమోదులను ఈ వార్డు సభల ద్వారా ఎంపిక చేస్తున్నదని అన్నారు. దీనివలన ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న పేద మధ్యతరగతి ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా ఈ వార్డు సభలలో నూతనంగా ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసాల కొరకు నూతనంగా దరఖాస్తులను అందించాలని గుండు చందన పూర్ణచందర్ డివిజన్ ప్రజలను కోరారు. ఈ వార్డు సభ ద్వారా 42 వడివిజన్లో ఇప్పటివరకు 90 రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని ఇంకా 193 రేషన్ కార్డుల దరఖాస్తులు ఎంక్వయిరీ చేయనున్నారని అదనంగా ఈరోజు కూడా వచ్చే దరఖాస్తులతో పాటు పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేసి అర్హులైన వారందరికీ కూడా రేషన్ కార్డులను అందించడం జరుగుతుందని అన్నారు. ఈరోజు దరఖాస్తు ఇవ్వగా మిగిలిన వారు ఎవరైనా ఉంటే కాశిబుగ్గలోని జి డబ్ల్యూ ఎం సి సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తులను అందజేయవచ్చని గుండు చందన పూర్ణచందర్ తెలిపారు.

ఈ ప్రజాపాలన వార్డుసభ కార్యక్రమంలో డివిజన్ క్లస్టర్ ఆఫీసర్ అనిల్ కుమార్, వరంగల్ ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, ఖిల్లా వరంగల్ తహసిల్దార్ నాగేశ్వర్ రావు, డివిజన్ ఆఫీసర్ ఆరోగ్యం, మాజీ కార్పొరేటర్ కెడల పద్మ జనార్ధన్, నాయకులు ఎలుగు సాంబేశం, దామెరకొండ కరుణాకర్, మజ్జిగ తిరుమల్, కందగట్ల హరిత, బోలుగొడ్డు అనిల్, పూసల కిరణ్, జింక రమేష్, విలాసాగరం శ్రీను, సయ్యద్ బషీర్, మునుకుంట్ల చంద్రమౌళి, వనం వేణు, కంచ మల్లయ్య, కంచన్ నరేష్, పాలకుర్తి సుమన్, బండ్ల ప్రవీణ్, శంకేసి అనిల్, అవునూరి కుమార్, ఆవునురి రవి, జింక కుమార్, మహిళలు మునుకుంట్ల విజయ, చిట్ల హేమలత, కానుగంటి పద్మ, భకి కల్పన లతోపాటు సానిటరీ ఇన్స్పెక్టర్ కరుణాకర్, మెప్మా సి ఓ ప్రవీణ్, శానిటరీ జవాన్లు అశోక్, రాజయ్య, ఆర్పీలు మాడిశెట్టి కవిత, బజ్జూరి సురేఖ, ఎలుగు రమ, చిమ్మని భార్గవి, బండారి శ్రీకళ, కైరకొండ మహేశ్వరి లతోపాటు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

వాయిస్ టుడే– తొర్రూర్ జనవరి 23: స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన చిన్ననాటి స్నేహితులు డివిజన్లోని నర్సింహులపేట గ్రామానికి చెందిన లింగన్న యాదవ్ అనే వ్యక్తి రెండు కిడ్నీలు ఫెయిల్ అయి చిన్నతనంలోనే చనిపోవడంతో అతని యొక్క చిన్న పిల్లలకు తొర్రూర్ లోని ఏకశిలా జూనియర్ కళాశాలలో అతని తోటి చదువుకున్న స్నేహితులు అతని కుటుంబానికి సుమారు 10,000 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు సలీం, కుమార్, శోభన్, యువరాజ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో వెజ్, నాన్ వెజ్ మార్కెట్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్





కరీంనగర్, జనవరి 23 (వాయిస్ టుడే): కరీంనగర్ లోని పద్మానగర్ లో దాదాపు రూ.14 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి, ఎంఎల్ఏ గంగుల కమలాకర్, నగర మేయర్ సునీల్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ కరీంనగర్ లో రూ.14 కోట్లతో నిర్మించిన ఈ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ను ప్రారంభించడం సంతోషంగా ఉంది. నాకు తెలిసి రాష్ట్రంలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఇంత మంచి మార్కెట్ ఎక్కడా లేదనుకుంటా. ఈ మార్కెట్ కరీంనగర్ ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. దీంతోపాటు కరీంనగర్ లోని ఇతర వార్డుల్లోనూ ప్రజల సౌకర్యార్థం ఈ మార్కెట్లను నిర్మించి అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. దానివల్ల ప్రజలకు దూర భారం తగ్గుతుంది. ట్రాఫిక్ సమస్య తగ్గుతుంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇంకా సహకరించాలని కోరుతున్నా. అట్లాగే వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ నిధులను చెల్లించాల్సి ఉంది. వాటిని వెంటనే మంజూరు చేయాలని కోరుతున్నా అన్నారు. అట్లాగే రేపు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కరీంనగర్ లో 24 గంటలపాటు మంచి నీటి సరఫరా కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నరు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ రావు హాజరు కాబోతున్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా కరీంనగర్ లోని హౌజింగ్ బోర్డులో నిర్వహించే సభకు ప్రజలంతా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్ర్యమంలో డిప్యూటీ కార్పొరేటర్ చల్లా స్వరూప రాణి హరిశంకర్, కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్ అధికారులు పాల్గొన్నారు.



## నో హెల్మెట్ నో పెట్రోల్ నిబంధనలు పాటించాలి

**– జిల్లా అదనపు కలెక్టర్ సంధ్య రాణి**

వరంగల్ ( వాయిస్ టుడే) జనవరి 23: జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 2025 ను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేర అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిసిపి రవీందర్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి ,డిసి ఎస్ ఓ కిష్టయ్య తో పాటు పెట్రోల్ బంక్ యజమానుల తో జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం నాడు సమీక్షా సమావేశం నిర్వహించడమైనది. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్య రాణి మాట్లాడుతూ నో హెల్మెట్ – నో పెట్రోల్ అనే నిబంధనలు పెట్రోల్ బంక్ యజమానులు పాటించాలని అన్నారు. పెట్రోల్ బంక్ యజమానులు ట్రాఫిక్ నిబంధనల బోర్డులను ప్రదర్శించి వాహనదారులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఆర్టిఏ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించి ప్రమాదాలను అరికట్టాల్సిందిగా ప్రజలకు అవేర్నెస్ కల్పించాలని ఆర్టిఏ అధికారులను ఆదేశించడమైనది. రోడ్డు రవాణా సంస్థ వారు ప్రజల అవేర్నెస్ కల్పించాలని వారు ప్రతి వాహన శోధకులకు హెల్మెట్ తప్పనిసరి సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని రోడ్డు దాటడానికి సురక్షితమైన ప్రదేశాన్ని ఎంచుకోవాలని మద్యం సేవించి వాహనాలు నడప కూడదు, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడ పరాదు, అతివేగం ప్రమాదకరం , నిర్లక్ష్యం ఓవర్టేక్ చేయరాదు అనే స్లొగన్స్ ను అడుగడుగునా ఏర్పాటు చేసేలా రోడ్డు మూల మలుపులకు జాగ్రత్తగా వెళ్లవలసిందిగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయవలసిందిగా ఆర్టీఏ అధికారులకు ఆమె సూచించారు.

ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులకు డ్రైవింగ్ పైన అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ ఆర్టీఏ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శోభన్ బాబు పెట్రోల్ బంక్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ పెట్రోల్ బంక్ డీలర్లు, పౌర సరఫర అధికారి కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుక

జమ్మికుంట జనవరి 23 (వాయిస్ టుడే): సుభాష్ చంద్రబోస్ 137వ జయంతి సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని పద్మశాలి వీధిలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఆద్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు, ఈ సందర్భంగా కొలకాని రాజు, మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ పూలదండ వేసి నివాళులు అర్పించారు. కొలకాని రాజు, జీడి మల్లేష్ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ కి జయంతి తప్ప వర్ధంతి లేని ఏకైక స్వాతంత్ర్య వీరుడని, ఒకవైపు గాంధీజీ మొదలైన నాయకులందరూ అహింస మార్గంలో స్వాతంత్ర్య సాధించాలని పోరాడుతుంటే కేవలం అహింస ద్వారా స్వాతంత్ర్యం సాధించలేమని సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టావచ్చని నమ్మి ఆచరణలో పెట్టిన మహనీయుడు అని, దేశ యువతకి నాకు మీ రక్తాన్ని ఇవ్వండి, నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తానని, ఒక వ్యక్తి మరణించవచ్చు కానీ అతని ఆలోచన ఇంకో వంద మందికి స్ఫూర్తిని ఇస్తుందని యువతకు పిలుపునిచ్చారు. అతని మరణం ఇప్పటికీ మిస్టరీగానే మిగిలిపోయిందని ఈరోజు తన పేరు మీద దేశవ్యాప్తంగా పరాక్రమ దివాస్ గా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో అప్పం మధు, మోడం రాజు ఇటుకాల స్వరూప,కొండ్ల నగేష్,రాచపల్లి ప్రశాంత్, కేశ స్వరూప బూరుగుపల్లి రాము, శ్రీవర్తి అఖిల్, శ్రీవర్తీ ప్రవీణ్,ఉడుగుల మహేందర్,కొలకాని అరవింద్, గట్టు రాకేష్,ముకుంద సుధాకర్, అప్పల రవీందర్ పాల్గొన్నారు.



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**ప్రజా పాలనలో భాగంగా ప్రజల వద్దకే అధికారులతో గ్రామ సభలు**

**జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామ సభలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు**

జమ్మికుంట జనవరి 23 (వాయిస్ టుడే): గ్రామ సభలలో లబ్ధిదారులను ఉద్దేశించి నాగరాజు మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో నాలుగు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టిందని అన్నారు. రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల విషయంలో నిజమైన లబ్ధిదారుల ఎంపిక మరియు పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ, గ్రామసభల ద్వారా లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుందనీ ప్రజలకు తెలియజేశారు. %దీ=రా% పది సంవత్సరాలలో జరగని అభివృద్ధి! తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ సంక్షేమ ప్రజా పాలనలో, వచ్చిన సంవత్సరంలోనే అనేకమైన ప్రజారంజక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, అర్హులైన కుటుంబాలకు ప్రతి పేద ఇంటికి సంక్షేమ ఫలాలు అందే విధంగా ప్రజా ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. పది సంవత్సరాల పాలనలో ఏ ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వకుండా నాటి BRS ప్రభుత్వం కాలం వెల్లదీసిందని అనేక రకాల ఇబ్బందులకు గురిచేసిందని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అందరికి రేషన్ కార్డులతో పాటు లబ్ధిదారులకు ప్రతి పథకాన్ని అందజేయడానికి, పారదర్శకంగా అమలు చేయడం జరుగుతుంది అని అన్నారు. %దీ=రా, దీభీ% నాయకుల మాయ మాటలు నమ్మి అధైర్యపడవద్దని పర్లపల్లి నాగరాజు ప్రజలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి ఉమ్మడి సందీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల ప్రశాంత్, నాగండ్ల నరేష్, గుర్రపు సంపత్ రెడ్డి, పర్లపల్లి విజయ్, కావటి తిరుపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు తీర్చండి - అధికారులకు గులాబీ పువ్వు ఇచ్చి వినూత్న నిరసన

**– హుజురాబాద్ ఎం ఎల్ ఏ పాడి కౌశిక్ రెడ్డి**



జమ్మికుంట జనవరి 23 (వాయిస్ టుడే): హుజురాబాద్ నియోజక వర్గంలో గురువారం రోజు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అధికారులకు గులాబీ పువ్వు లతో వినూత్న నిరసన తెలిపారు. గ్రామ సభల్లో పాల్గొని ప్రజలను ప్రశ్నించకుండా కింద కూర్చుని పువ్వులు ఇచ్చి దయచేసి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవెర్చాలని,రైతు కూలీలకు రూ.12 వేలు,మహిళలకు రూ. 2500,ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు,రుణమాఫీ తదితర డిమాండ్లతో ప్రజలతో కలిసి పువ్వులు ఇచ్చి డిమాండ్లను తీర్చాలని కోరారు.

## సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే నెంబర్ వన్ తెలంగాణ

**చామనపల్లిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్చార్జ్ శ్రీనివాస్**



కరీంనగర్ రూరల్, జనవరి 23 (వాయిస్ టుడే): కరీంనగర్ రూరల్ మండలంలోని చామనపల్లి గ్రామంలో ఎస్డిఎఫ్ నిధుల ద్వారా మంజూరైన సీసీ రోడ్డు పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ ఇన్చార్జి పురుమళ్ళ శ్రీనివాస్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పల్లెల అభివృద్ధికి విశేషంగా నిధులు కేటాయించి కృషి చేస్తుందన్నారు. దేశాభివృద్ధికి పల్లెలు పట్టుకొమ్మలు లాంటివని పల్లెలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజాపాలనతో ప్రజలకు చేరువైందన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల్ అధ్యక్షుడు కంరెడ్డి రాంరెడ్డి , బ్లాక్ అధ్యక్షుడు సాయిని తిరుపతి , మండల ఉపాధ్యకుడు జెగ్గని కనుకయ్య, మండల కార్యదర్శి సాయిని శ్రీనివాస్ ,గ్రామ అధ్యక్షుడు శంకరయ్య, నాయకులు బుర్ర గంగాయ్య , డీకొండ గంగాయ్య పాల్గొన్నారు.



## జయంతే తప్ప, వర్ధంతి లేని ఏకైక మహోన్నతమైన నాయకుడు, ఫ్రీడమ్ ఫైటర్ మన నేతాజీ సుభాష్ చంద్రబోస్

కరీంనగర్, జనవరి 23 (వాయిస్ టుడే): జనవరి 23,1897 న జన్మించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత దేశ గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడని, జయంతే తప్ప, వర్ధంతి లేని ఏకైక మహోన్నతమైన నాయకుడు మన నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్లోని సుభాష్ నగర్ లో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఒకవైపు గాంధీ మొదలైన నాయకులందరూ అహింసావాదంతోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తే, సుభాష్ చంద్రబోస్ మాత్రం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టిన గొప్ప యోధుడన్నారు. మీ రక్తాన్ని ధారపోయండి మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తానని చెప్పి భారత ప్రజలను బ్రిటిష్ వ్యతిరేక పోరాటంలో తమతో పాటు చేరమని బోస్ పిలుపునిచ్చారని తెలిపారు. ముఖ్యంగా దేశ స్వతంత్రం కోసం ఆజాద్ హింద్ ఫౌజ్, ఇండియన్ నేషనల్ ఆర్మీని బోస్ స్థాపించారన్నారు. జైహింద్ అనే ఉత్తేజ పూరితమైన నినాదంతో, స్వాతంత్రం ఒకరు ఇచ్చే బిక్ష కాదు, యుద్ధం చేసి సాధించుకోవాల్సిన హక్కు అని ఎలుగెత్తి చాటిన నాయకుడు నేతాజీ అన్నారు. మొట్టమొదటి స్వతంత్ర భారత ప్రభుత్వాన్ని అండమాన్లు ఏర్పాటు చేసిన ఘనత నేతాజీ దే నన్నారు. బ్రిటిష్ పాలెం నుండి భారత దేశ స్వతంత్రానికి మార్గం సుగమం చేసిన సాధన పద నిర్మాణ దక్షుడు, జాతీయ భావాలున్న నిజమైన విప్లవ నేత పుట్టినరోజు వేడుకలను ప్రతి ఏటా పండుగల నిర్వహించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రధానంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ మరణం కూడా వివాదాస్పదమైందని, 1945 ఆగస్టు 18 లో తైవాన్లో జరిగిన విమాన ప్రమాదంలో బోసు మరిణించాడని ప్రకటించినప్పటికి, అతను ప్రమాదం నుంచి బయట పడి అజ్ఞాతం లోకి వెళ్ళాడని, ఆయన ఇంకా జీవించి ఉన్నారనే విశ్వాసంతో ఆయన వర్ధంతి కార్యక్రమాలు జరగవన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, నాయకులు బల్బీర్ సింగ్, పాదం శివరాజ్, కైలాస నవీన్, శీను, కోటేష్ పాల్గొన్నారు.

# ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తాం

**ప్రతిపక్షాల మాటలు నమ్మి ఆగం కావొద్దు**

**ముంజంపల్లి గ్రామసభలో ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ**



మానకొండూర్, జనవరి 23 (వాయిస్ టుడే): ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని అమలు చేసి తీరుతామని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రతిష్టాత్మకమైన నాలుగు సంక్షేమ పథకాలఅమలులో భాగంగా మానకొండూర్ మండలం ముంజంపల్లిలో నిర్వహించిన గ్రామసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి హామీని అమలు చేస్తామన్నారు. హామీల అమలు విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దని, ప్రతిపక్షాల ప్రచారాలను నమ్మి ఆగం కావద్దని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు అనవసరపు రాద్ధాంతం చేస్తూ సభలను అడ్డుకొనే ప్రయత్నం చేస్తున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధిని అడ్డుకునే ప్రతిప్రక్షాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. గ్రామ సభల ద్వారా ఎటువంటి అవినీతి, అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారిందని, రాష్ట్ర ప్రభుత్వం అప్పుల్లో ఉన్నప్పటికీ కూడా పేదలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారన్నారు. ఇప్పటికే ఉచిత బస్సు , ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్ లాంటి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేయడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం కిందామీద పడగా, అధికారంలోకి వచ్చి ఏడాదికే కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల వరకు రుణ మాఫీ చేయగలిగిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి గుర్తు చేశారు. ముంజంపల్లి గ్రామంలో 195 మందికి కోటి 26 లక్షల 28వేల రూపాయల రుణమాఫీ, సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ పొందలేని మరికొందరి త్వరలోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్ర్యమంలో మానకొండూర్ మండల తహసీల్దార్ రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శి పద్మలత, సాంకేతిక సహాయకురాలు మమత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందరిగి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి,రాజు పాల్గొన్నారు.

# మీ రచనలు మా అందరికీ ఆదర్శం

**కొండల్ రావు సారంటే**
**మా అందరికీ హడల్...**

**"రామాయణ కల్పవృక్షం - లోకానుశీలనం" సాహస విశ్లేషణ**

**ఎస్సారార్ కాలేజీ అంటే గుర్తొచ్చేది కొట్లాటలు...విజయాలే**

**కాలేజీ అభివృద్ధికి తప్పకుండా క్రుషి చేస్తా**

**సమాజంలో విలువలు పడిపోతున్నయ్.**

**మీ రచనలతో ప్రజలను మేల్కొల్పండి**

**అవాస్తవాలను ఖండించకపోవడం కూడా తప్పే**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు**

**ఎస్సారార్ కళాశాలలో 3 పుస్తకాలను ఆవిష్కరించిన బండి సంజయ్**




కరీంనగర్, జనవరి 23 (వాయిస్ టుడే): ప్రముఖ రచయితలు డాక్టర్ వెలిచాల కొండల్ రావు, డాక్టర్ గండ్ర లక్ష్మణరావు, ప్రొఫెసర్ కలువకుంట రామక్రిష్ణ రచనలు తమకు ఆదర్శమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. వారి రచనలు తమకు పాఠాలే కాకుండా అప్పుడప్పుడు గుణపాఠాలు కూడా అవుతాయని వ్యాఖ్యానించారు. సమాజంలో నైతిక విలువలు, కుటుంబ బంధాలు పతనమవుతున్నాయని, రచయతలు, కవులు తమ రచనలతో మళ్లీ ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. సమాజంలో జరిగే చెడును, అవాస్తవాలను ఖండించకపోవడం కూడా తప్పే అవుతుందనే విషయాన్ని గ్రహించాలన్నారు. ధర్మం అనేది ఆధారంగా రచనలు, కవిత్యాలు రాయాలని కోరారు.ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల సెమినార్ హాలులో డాక్టర్ గండ్ర లక్ష్మణరావు రచించిన "రామాయణ కల్పవృక్షం %-% లోకానుశీలనం", డాక్టర్ మండలోజు నర్సింహస్వామి రచించిన "డాక్టర్ వెల్చాల కొండల్ రావు జీవితం %-% వ్మాయ సేవ", ప్రొఫెసర్ కలువకుంట రామక్రిష్ణ "ఫ్రాగ్రన్స్ ఆఫ్ లైఫ్" పేరిట రచించిన ఇంగ్లీష్ అనువాద పుస్తకాలను బండి సంజయ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ఎస్సారార్ కళాశాల అంటే నాకు గుర్తొచ్చేవి కొట్లాటలు.విజయ ధ్రువీకరణ పత్రాలే. ఈ కాలేజీలోనే నిరంతరం కొట్లాడుకునే వాళ్లం. అట్లాగే ఎస్సారార్ కళాశాల పరిధి కూడా నా కార్పొరేటర్ పరిధిలోనిదే.గెలిచిన ప్రతిసారి ఎన్నికల ధ్రువీకరణ పత్రాలు అందుకున్నది కూడా ఇక్కడే. కాబట్టి ఎస్సారార్ కళాశాల అభివృద్ధికి తప్పకుండా నావంతు క్రుషి చేస్తా. ముగ్గురు ఉద్దండులు రచించిన పుస్తకాలను నాలాంటి సామాన్యుడి చేతుల మీదుగా ఆవిష్కరించడం అదృష్టంగా, గర్వంగా భావిస్తున్నా. సామాన్యుడిని. రాజకీయ నాయకుడిని. మీ రాతలు, కవిత్వాలు సమాజానికి అద్దం పట్టేవే. మా అందరికీ పాఠాలే. కొన్నిసార్లు గుణపాఠాలుగా భావిస్తూ మా నడవడికను మార్చుకుంటాం. సమాజంలో జరిగే మంచి చెడులను ఎప్పటికప్పుడు మీ రచనలతో లేవనెత్తుతూ సమాజాన్ని అప్రమత్తం చేస్తారు.లోకం పోకడలపై మీరు సంధించే అక్షరాలు మాలాంటి వాళ్లకు ఎప్పటికప్పుడు హెచ్చరికలే. అందువల్లనే మేమంతా పండితుల మాటలను వింటూ ఉంటాం. అట్లాంటి గొప్ప పేరున్న పండితుల్లో నాకు బాగా నచ్చిన వారు మా కొండల్ రావు, డాక్టర్ గండ్ర లక్ష్మణరావు, డా" కలువకుంట రామకృష్ణ గార్లు. మీరంతా మాలాంటి వాళ్లందరికీ మార్గదర్శకులు. ఇగ కొండలరావు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ తరానికి ఆదర్శం. వారి అంకిత భావం, వృత్తి నిబద్ధత మాలాంటి ఎందరికో ఆదర్శప్రాయం. వారి జీవితం గురించి, సాహిత్య సేవ గురించి రాయాలంటే పీహెచ్ డీ గ్రంథమైతది. 'జయంతి' పత్రిక నిర్వహణ కొండల్ రావు సాహిత్య సేవకు నిలువెత్తు నిదర్శనం.ఇగ మన కరీంనగర్ పండిత దిగ్గజం లక్ష్మణరావు గురించి ఎంత చెప్పినా తక్కువే. తెలుగు రాష్ట్రాల్లోనే సుపరిచితుడు. వారి ప్రసంగాలను చాలాసార్లు వినేవాడిని. ఇగ మనందరికీ శ్రీరామచంద్రుడన్నా, రామాయణమన్నా గుండెల్లో పెట్టుకొని పూజించుకుంటాం. ఎందుకంటే రామాయణం మనకు నిత్య పారాయణం. ఎప్పుడు, ఏ రూపంలో విన్నా మళ్లీ మళ్లీ వినాలన్పించేంత నిత్య నూతనం. నా ఆదర్శ రాముడు, అందాల రాముడు, అభినవ రాముడు, అయోధ్య రాముడే మనందరికీ ఆదర్శం. ధర్మానికి ప్రతి రూపం రాముడు. ఆదర్శాలు చెప్పడం కాదు, ఆచరించి చూపిన మహనీయుడు. అటువంటి శ్రీరాముడి చరిత్రను 'రామాయణ కల్పవృక్షం' పేరుతో విశ్వనాథ సత్యనారాయణ మనకు గొప్ప పుస్తకాన్ని అందించారు.విశ్వనాథ సత్యనారాయణ గొప్ప కవి. ఆయనే ఒక మహా విశ్వవిద్యాలయం. బతికి ఉన్నంత కాలం మన సాంప్రదాయాలు, కట్టుబాట్లు చెదరకుండా కాపాడిన మహానుభావుడు. వారు రచించిన 'రామాయణ కల్పవృక్షం' కోట్ల మందిని కదిలించింది. ఆ పుస్తకంలోని అంశాలపై విశ్లేషణ(వ్యాఖ్యానం) చేయడమంటేనే ఓ సాహసం. డాక్టర్ గండ్ర లక్ష్మణరావు ఆ సాహసం చేశారు. "రామాయణ కల్పవృక్షం %-% లోకానుశీలనం" పేరుతో అనేక విషయాలను జోడించి అద్భుతమైన వ్యాఖ్యానం అందించారు. కల్పవృక్షంలోని రత్నాలన్నింటినీ ఒకచోట ఏర్చికూర్చి దండలాగా మార్చి సహజ సుందరంగా, సరళంగా అందరికీ అర్థమయ్యేలా అందించగలిగారు.నిజంగా డాక్టర్ గండ్ర లక్ష్మణరావు చేస్తున్న సాహిత్య సేవ చాలా గొప్పది. వారిని అభినందించకుండా ఉండలేం. కార్పొరేటర్ గా ఉన్నప్పుడు వారి వద్దకు వెళ్లి అనేకసార్లు కరపత్రాలు రాయించుకున్నా.డా" కలువకుంట రామకృష్ణ కేవలం ఎస్.ఆర్.ఆర్.కాలేజీ ప్రిన్సిపాల్ గా మాత్రమే కాదు, గొప్ప పండితులు కూడా. శ్రీ కృష్ణ, యతీంద్ర రామానుజ జియ్యంగార్ల పుత్రుడు. వారి ఉన్నతికి వారసత్వ సంస్కారమే కారణమైందనుకుంటా. ఇంతటి మహా మహా పండితుల పుస్తకాలను ఆవిష్కరించడం నా అదృష్టంగా భావిస్తున్నా. ఈ సందర్భంగా ఇక్కడున్న మహానుభావులైన పండితులు, రచయితలను నేను కోరేదొక్కటే సమాజంలో నైతిక విలువలు పతనమవుతున్నయ్. కుటుంబ బంధాలు సన్నగిల్లుతున్నయ్.విదేశీ సంస్కృతి పేరుతో జాతీయ భావజాలంపై పెద్ద ఎత్తున దాడి జరుగుతోంది. కార్పొరేట్ శక్తులు విదేశీ మోజును, విదేశీ సంస్కృతిని మనమీద బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తున్నయ్. ధర్మం ఆధారంగా రచనలు, కవితలు రాయాలని కోరుతున్నా. సొంత నిర్ణయాలను, అవాస్తవాలను సమాజంపై రుద్దే ప్రయత్నాలను తిప్పికొట్టాలి.వాటిని ఖండించకపోతే కూడా తప్పే అవుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.మన దేశ సంస్కృతి, సంప్రాదాయాల గొప్పతనాన్ని, ఘనమైన వైభవాన్ని నేటి యువతకు తెలియజేయండి. విదేశీ మోజులో పడి మన సంస్కృతి, సాంప్రదాయాలను మర్చిపోతే జరిగే నష్టాన్ని అర్థమయ్యేలా రచనలు చేయండి. కుటుంబ బంధాలను, నైతిక విలువలను పెంపొందించండి. ఇట్లాంటి పెద్దలు రచించే పుస్తకాలను చదవాలని కోరుతున్నా. ఇట్లాంటి పుస్తకాలను చదవకుండా టీవీలు, సీరియల్స్,ఇంటర్నెట్ కు పరిమితం కావడం సరికాదు.మీ రచనలు విదేశీ మోజుల పడే వారికి అంకుశం కావాలి.జాతీయ వాద భావజాలాన్ని పెంపొందించేందుకు, మన యువతను మేల్కొల్పే సూర్యకిరణాలు కావాలే. దేశాన్ని ప్రేమించే, దేశ గౌరవాన్ని కీర్తించేలా కవిత్వాలు, పుస్తకాలను నేటి తరానికి అందించాలే. అంతిమంగా మనసులను కలిపి ఉంచే కవిత్వం రావాలని కోరుతూ ఈ అవకాశాన్ని కల్పించినందుకు మరొక్కసారి మీ అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నా అన్నారు.




## అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారి శ్రీయాన్ పుట్టినరోజు వేడుక

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జనవరి 23: అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు పుట్టినరోజు వేడుకలు చేసుకోవడం శుభపరిణామమని తడగొండ అంగన్‌వాడీ టీచర్ రాజమని తెలిపారు. బోయినపల్లి మండలం తడగొండ అంగన్‌వాడీ కేంద్రంలో చదువుకుంటున్న సింగరి శ్రియాన్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీయాన్ తల్లిదండ్రులు సింగరి సమతా వెంకటేష్ చిన్నారులకు పండ్లు అందజేశారు. చిన్నారులు, తల్లిదండ్రులు ,సిబ్బంది ఉన్నారు.


## వీధి వ్యాపారుల కోసం నిర్మించిన షట్టర్లు ప్రారంభం



కరీంనగర్, జనవరి 23 (వాయిస్ టుడే): కరీంనగర్ స్మార్ట్ సిటీ నిర్మాణంలో భాగంగా వీధి వ్యాపారుల కోసం 43,17,వ డివిజన్ లలో మున్సిపల్ నిదులతో నిర్మించిన షట్టర్లను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్, నగర మేయర్ యాదగిరి సునీల్ రావుతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్లు సరిల్ల ప్రసాద్, కచ్చు రవి, కొండపల్లి సరిత సతీష్ డివిజన్ వాసులు పాల్గొన్నారు.

## దేశ స్వాతంత్ర పోరాటంలో సుభాష్ చంద్రబోస్‌ది కీలకపాత్ర

**- డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**



కరీంనగర్, జనవరి 23 (వాయిస్ టుడే): సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని నగరంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, అర్ష మల్లేశం పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినామని,దేశ స్వాతంత్రము కోసం చంద్రబోసు కీలక పాత్ర పోషించినారని, ఆజాద్ హింద ఫౌజ్ ను స్థాపించి దేశ స్వాతంత్రం కోసం ఎంతగానో పాటు పడ్డారని ఆయన చూపిన బాటలో నేటి యువత నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మల్యాల సుజిత్ కుమార్, అజీమ్ మహమ్మద్, ముస్తాక్ అహ్మద్, కలువల రాంచందర్, అమీర్, కుర్ర పోచయ్య, విక్టర్, పెద్ది గారి తిరుపతి, వంగల విద్యాసాగర్, రోళ్ళ సతీష్, సలీముద్దీన్, ముక్క భాస్కర్, షబానా మహమ్మద్ అనీఫ్, ముల్కల కవిత యోనా, సత్తినేని శ్రీనివాస్, యనమల మంజుల, దీకొండ శేఖర్, దండి రవీందర్, పర్వత మల్లేశం, హసీనా ,బషీర్, మాదాసు శ్రీనివాస్, మహమ్మద్ చాంద్, స్వప్న శ్రీ , కాడే రఘు, అశోక్, శిల్ప పాల్గొన్నారు.



## గుండెపోటుతో పంచాయతీరాజ్ ఈఈ మృతి

కరీంనగర్, జనవరి 23 (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజినీర్ ఆర్ చంద్రశేఖర్ (59) గురువారం గుండెపోటు మరణించారు. పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన చంద్రశేఖర్ ఉద్యోగరీత్యా కరీంనగర్ లోని విద్యానగర్ లో నివాసం ఉంటున్నారు. ఉదయం గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు చంద్రశేఖర్ ను హుటాహుటిన అపోలో రీచ్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఉదయం 10.30 గంటల ప్రాంతంలో ఆయన తుది శ్వాస విడిచారు. గుండెపోటుతో పంచాయతీరాజ్ ఈఈ చంద్రశేఖర్ మరణించిన విషయం తెలుసుకున్న మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి హుటాహుటిన ఆపోలో రీచ్ కు చేరుకొని ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మరణానికి గల కారణాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న చంద్రశేఖర్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. చంద్రశేఖర్ మృతిపట్ల వారు సంతాపం ప్రకటించారు. ఆస్పత్రిని సందర్శించిన వారిలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జీ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. అలాగే ఈఈ ఆకస్మిక మృతి విషయాన్ని తెలుసుకున్న పంచాయతీ రాజ్ పర్యవేక్షక ఇంజినీర్ లచ్చయ్య, క్వాలిటీ కంట్రోల్ ఈఈ సూర్యప్రకాశ్ తోపాటు పలువురు డెప్యూటీ ఈఈలు, ఏఈలు, మినిస్టీరియల్ స్టాఫ్ ఉద్యోగులు ఆస్పత్రికి చేరుకుని సంతాపం వ్యక్తం చేశారు.



## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్

### వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం సమావేశం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జనవరి 23: బోయినపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ అధ్యక్షతన పాలక వర్గం 2వ సాధారణ సమావేశం ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశంలో సభ్యులు అందరూ కలసి పలు అంశాల పట్ల చర్చించి తీర్మానం చేయడం జరుగగా ఏ ఏం సి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఎన్నికలు ఇచ్చిన హామీ వరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ జరిగిందని అలాగే రైతు భరోసా పథకం కూడా త్వరలోనే అమలు చేస్తుందని అన్నారు. రైతులకు అందుబాటులో ఉండే విధంగా మార్కెట్ యార్డులో చేపట్టబోయే పనుల గురించి చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఎండీ బాబు, అనుముల హరికృష్ణ , గుడి శేఖర్ రెడ్డి, కళ్లపెల్లి సతీష్,మెరుపుల మహేష్,నిరటి ప్రదీప్,అద్దంకి రమేష్, రోమల అజయ్, ట్రేడర్ జక్కని సందీప్, మార్కెట్ కార్యదర్శి పి. రమణ మరియు మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.



## నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళులర్పించిన బోయినపల్లి ప్రవీణ్ రావు

కరీంనగర్, జనవరి 23 (వాయిస్ టుడే): ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు , ఫ్రీడమ్ ఫైటర్, మహోన్నతమైన నాయకుడు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి వేడుకలు కరీంనగర్లోని హౌసింగ్ బోర్డులో స్థానిక బిజెపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ముందుగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. ముఖ్యంగా దేశ స్వతంత్రం కోసం నేతాజీ తీసుకున్న నిర్ణయాలతో నేడు భారతీయులు స్వేచ్ఛ వాయులు పీల్చగలుగుతున్నారన్నారు. ముఖ్యంగా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను గోసపెట్టడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన. ప్రజా పాలన గ్రామసభలు రస బాసగా మారుతున్నాయని, కాంగ్రెస్ అరకోరా పథకాలను అమలు చేసి ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటుందన్నారు. ఏడాది గడిచిన ఏ ఒక్క గ్యారెంటీ ఏ ఒక్క పథకం కూడా సక్రమంగా కాంగ్రెస్ అమలు చేయలేకపోయిందని, నేడు మళ్లీ ప్రజలను మోసం చేయడానికి ప్రజా పాలన గ్రామసభల పేరిట కొత్త నాటకాలు మొదలు పెట్టిందని ఆయన విమర్శించారు. ఏడాది కాలం క్రితం ప్రజల నుండి స్వీకరించిన ప్రజాపాలన దరఖాస్తులకు నేటికీ మోక్షం కల్పించలేదని, నేడు మళ్లీ గ్రామసభల పేరిటప్రజాపాలన దరఖాస్తులను కాంగ్రెస్ ప్రభుత్వం స్వీకరించి ఏం చేస్తుందని ఆయన ప్రశ్నించారు.



## గ్రామసభలు ఉత్తముచ్చటేనా ?

### రానున్న ఎన్నికల స్టంట్ కోసమే గ్రామ సభలు

### తూతూ మంత్రంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం సిగ్గుచేటు

కరీంనగర్, జనవరి 23 (వాయిస్ టుడే): బూటకపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక మొండిచెయ్యి చూపిన కాంగ్రెస్‌పై ప్రజల్లో ఆగ్రహం వెల్లువెత్తుతూనే ఉన్నదని మాజీ మేయర్ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ మండిపడ్డారు. అన్ని అర్హతలు ఉన్నా గతంలోనూ దరఖాస్తు చేసుకున్నా జాబితాలో పేర్లు రాలేదని, లబ్ధిదారులుగా ఎంపిక చేసిన వారికి రశీదు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేషన్ కార్డులు, రైతుభరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభలు కేవలం ఎన్నికల స్టంట్ కోసమే అని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు.ఇందిరమ్మ ఇండ్లకు అనర్హులను ఎంపిక చేశారని,రుణమాఫీ, పింఛన్లు అందడం లేదని, మహాలక్ష్మి డబ్బులను ఎప్పుడు పంపిణీ చేస్తారని అధికారులు, ప్రజాప్రతినిధులపై ఆయా గ్రామస్తులు ప్రశ్నల వర్షం కురిపించడమే కనిపించిందని ఆయా గ్రామాల్లో ఎదురైన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక అధికారులు, పజాప్రతినిధులు తలలు పట్టుకున్నారని , పలుచోట్ల సర్వే సరిగ్గా లేదని, అవకతవకలు జరిగాయని అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్లపై కాంగ్రెస్ ప్రభుత్వం కర్కశంగా వ్యవరిస్తుంది.ఉన్నవారికే ఇండ్లిస్తరా? గరీబోళ్లను పట్టించుకోరా?' అంటూ సర్దార్ రవీందర్ సింగ్ ధ్వజమెత్తారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ప్రజా సమస్యలను పరిగణనలోకి తీసుకుని గ్రామ సభల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పారదర్శకంగా దృష్టిసారించి అర్హులకే పథకాలను అమలు చేయాలని సర్దార్ రవీందర్ సింగ్ డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో గుంజపడుగు హరిప్రసాద్, ఎడ్ల అశోక్, పోన్నం అనీల్ గౌడ్, కెమసారం తిరుపతి, పెంద్యాల మహేష్, మేకల చంద్రశేఖర్ యాదవ్, తుల భాస్కర్ రావు పాల్గొన్నారు.



## పరపతితోనే సహకార సంఘాల మనుగడ

### మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

మానకొండూర్, జనవరి 23 (వాయిస్ టుడే): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు పరపతి పెంచుకున్నప్పుడు మనుగడ సాధిస్తాయని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శంకరపట్నం మండలం ఆముదాలపల్లి గ్రామంలో మెట్ పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన రైతు సేవా కేంద్రం, వాణిజ్య భవన సముదాయాలకు గురావారం ఆయం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సహకార సంఘాలు రైతు సేవలో తరించాలన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఏడాదిలోనే రైతులకు 2లక్షల రుణమాఫీ చేసిందని, పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం చేయలేని పనిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. నిరంతరం రైతు సంక్షేమం కోసం పనిచేస్తున్నప్పటికీ బీఆర్ఎస్ నాయకులు పనిగట్టుకొని కాంగ్రెస్ పార్టీని, ప్రభుత్వాన్ని బదనాం చేస్తున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు బత్తుల శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్యగౌడ్, కొత్తగట్టు దేవస్థానం చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి, సంజీవరెడ్డి, డైరెక్టర్లు అంతం రవీందర్ రెడ్డి, తుమ్మల శ్రీరాంరెడ్డి, పద్మ, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అమ్ముల ఓదెలు పాల్గొన్నారు.



## ప్రజాపాలన గ్రామ సభలు సజావుగా సాగుతున్నాయి: ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం

గంగాధర, జనవరి 23 (వాయిస్ టుడే): గ్రామ సభలపై కొంతమంది బీఆర్ఎస్ బేవర్స్ బ్యాచ్ అబద్ధపు ప్రచారం చేస్తున్నారని, 98% గ్రామ సభలు సజావుగా సాగుతున్నాయని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం మధుర నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగాధర మండలంలోని నారాయణపూర్ ప్రాజెక్టును పూర్తి చేస్తాం, ముంపు బాధితులను ఆదుకుంటామని, నారాయణపూర్ ప్రాజెక్టు దశాబ్దాల సమస్య అని దశాబ్దాలుగా ప్రభుత్వాలు మారాయి, పాలకులు మారిన ప్రాజెక్టు అభివృద్ధిపై ఎవరు దృష్టి సారించలేదని ఎమ్మెల్యే అన్నారు. చాలామంది ఎమ్మెల్యేలుగా, స్వయంగా నారాయణపూర్ గ్రామం నుండి ఎమ్మెల్యేగా గెలిచిన వారు ఉన్నారు. అయినా నారాయణపూర్ ముంపు సమస్య పరిష్కారం కాలేదు.చొప్పదండి నియోజకవర్గం లోని పెండింగ్ ప్రాజెక్టులను అన్నిటినీ పూర్తి చేసి, చివరి మడి వరకు సాగునీరు అందిస్తామన్నారుగ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందజేయడానికి ప్రభుత్వం గ్రామ సభలను నిర్వహిస్తుందని, గత పదేండ్లలో అప్పటి ప్రభుత్వం ఒక్క గ్రామ సభను కూడా నిర్వహించలేదు, ప్రజలకు కనీసం ఒక రేషన్ కార్డు అందించలేదు. గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామసభలకు విశేష స్పందన లభిస్తుంటే, గ్రామ సభలకు వస్తున్న స్పందనను చూసి ఓర్చుకోలేక కొందరు బేవర్స్ బీఆర్ఎస్ బ్యాచ్ అసత్యపు ప్రచారం చేస్తూరాక్షసానందం పొందుతుందని ఎమ్మెల్యే అన్నారు.ప్రజలు ఎవ్వరూ అసత్య ప్రచారాన్ని నమ్మి ఆందోళనకు గురి కావద్దు, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించి తీరుతాం చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ ప్రకటన మంత్రి ఉత్తమ్ కుమార్ చేశారని, నారాయణపూర్ ప్రాజెక్టును పూర్తి చేస్తామని, నారాయణపూర్ గ్రామాన్ని ముంపు గ్రామంగా తీసుకుంటామని ప్రకటించి ఇక్కడి ప్రజలకు భరోసా కల్పించారు. చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తామని ప్రకటించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కు నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాననిఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు.

# గ్రామసభల్లో చదివే జాబితా తుది జాబితా కాదు..!

### అర్హత ఉండి పేరు రాకపోతే మళ్ళీదరఖాస్తు చేయండి

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



పాలేరు , జనవరి 23 (వాయిస్ టుడే) : గ్రామసభల్లో చదివే జాబితా తుది జాబితా కాదని... ఈ నెల 26 నుంచి అమలు కాబోతున్న నాలుగు పథకాల జాబితాలో పేర్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని జాబితాలో పేరు ఉంటే ఉన్నట్లు. లేకపోతే రానట్లు కాదని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. తిరుమలాయపాలెం మండలంలో కేశవాపురం, తిప్పారెడ్డి గూడెం, జల్లెపల్లి, హైదరసాయిపేట, పడమటి తండా, జోగులపాడు, చంద్రు తండా, మహ్మదపురం తదితర గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడారు. పేదవాళ్ళల్లో బహు పేదవాళ్ళకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఇలా ఏ పథకం అయినా అర్హత ఉన్న వారికే అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం జరిగే గ్రామ సభల్లో ప్రకటించే జాబితాలో అర్హత ఉండి పేరు రాకపోతే ఆ గ్రామ సభల్లోనే మళ్ళీ తెల్ల కాగితం పైన దరఖాస్తులు రాసి ఇచ్చినా వాటి ఆధారంగా అర్హులను ఎంపిక చేస్తామని తెలిపారు. పాలేరు నియోజకవర్గంలోనే కాదు. రాష్ట్రం అంతా ఇదే పద్ధతి అవలంభించడం జరుగుతుందని తెలిపారు. జాబితాలను ప్రకటించే క్రమంలో కొన్ని పొరపాట్లు దొర్లిన మాటలు వాస్తవమేనని వాటిని సవరించేందుకే మళ్ళీ గ్రామ సభలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. %జ% ఇది నిరంతర ప్రక్రియ అని విడతల వారీగా ప్రజా ప్రభుత్వంలో ప్రతీ పేదవానికి న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. ప్రతిపక్షం కావాలనే అనవసర రాద్ధాంతాలు సృష్టించుతుందని పేర్కొన్నారు. పేదవాడికి మంచి చేసే ప్రభుత్వాన్ని విమర్శించడం తగదన్నారు. ప్రతిపక్షాల ఆరోపణల్లో వాస్తవం లేదని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి కూడా ఒక పేదవాడికి కూడా న్యాయం చేయలేకపోయిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు ప్రజా ప్రభుత్వం చేస్తుంటే చూసి ఓర్వలేక అవాకులు చవాకులు పేలుస్తుందన్నారు. ఇలాగే చేస్తే రాబోయే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. ఈ పర్యటనలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, రామసహాయం నరేష్ రెడ్డి, చావా శివరామకృష్ణ , బెల్లం శీను, మంగీలాల్, కొప్పుల అశోక్, రామసహాయం అరవింద్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



## టీఎన్జీవోస్ నూతన కార్యవర్గానికి మంత్రి పొంగులేటి అభినందనలు

ఖమ్మం జనవరి 23 (వాయిస్ టుడే)ఖమ్మం : టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ నూతనంగా ఏర్పాటయిన సందర్భంగా గురువారం నూతన కార్యవర్గం తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారిని మంత్రి పొంగులేటి అభినందించారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు ఈ ప్రభుత్వం దశలవారీగా పరిష్కరిస్తుందని పేర్కొన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచడానికి ఉద్యోగుల సహకారం అవసరం అని తెలిపారు. వారికి రావలసిన పెండింగ్ బకాయిలు త్వరలోనే ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారంలో తన వంతు సహకారం టీఎన్జీవోస్ యూనియన్ కి ఉంటుందని తెలిపారు. వారు త్వరలో ఏర్పాటు చేసే స్టాండింగ్ కౌన్సిల్ సమావేశానికి తప్పకుండా హాజరై ఉద్యోగుల సమస్యలు తెలుసుకుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, ట్రెజరర్ వల్లపు వెంకన్న , సహాధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, జడ్.ఎస్. జైపాల్ విజయ్ కుమార్, గంగవరపు బాలకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ యర్రా రమేష్, కరణ్ సింగ్, వైస్ ప్రెసిడెంట్ విమెన్ లలితకుమారి, జాయింట్ సెక్రటరీ లు తాళ్లూరి శ్రీకాంత్, బూస చంద్ర శేఖర్, ఏలూరి హరికృష్ణ కోనార్, యాకూబ్ పాషా , జాయింట్ సెక్రటరీ విమెన్ శీలం రాధిక రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధా కృష్ణ, పబ్లిసిటీ సెక్రటరీ యర్రమల శ్రీనివాస్ , నెల్లూరి విజయ ఖమ్మం నగర శాఖ కమిటీ అధ్యక్షులు రమణా యాదవ్, శంకర్, నెల్లూరి రవి, పవన్, ప్రవీణ్ ముఖిత్ , మన్మదరావు, ఖమ్మం రూరల్ యూనిట్ అధ్యక్షులు సైదులు, కార్యదర్శి లింగమూర్తి, రఘునాధపాలెం యూనిట్ అధ్యక్షులు వీరయ్య , రుక్మారావు మన్మధరావు, రాజ్ కుమార్, భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

### డాక్టర్ శీలం పాపారావు

ఖమ్మం, జనవరి 23 ( వాయిస్ టుడే) : ఖమ్మం 3 టౌన్, బోసు బొమ్మ సెంటర్ ఏరియాలో ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు శ్రీ "నేతాజీ సుభాష్ చంద్రబోస్" జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘనమైన నివాళులు అర్పించటం జరిగింది . ఈ సందర్భంగా బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ , ఖమ్మం జిల్లా ప్రముఖ వైద్యులు %ణతీ%. శీలం పాపారావు మాట్లాడుతూ ఆంగ్లేయుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించి బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా భారత స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన గొప్ప జాతీయవాది నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు . ఈ కార్యక్రమంలో 1 టౌన్ అధ్యక్షులు గడిల నరేష్ , జిల్లా నాయకులు వీరవెల్లి రాజేష్ , బండ్ల రిగాన్ ప్రతాప్ , 1 టౌన్ నాయకులు పాలెపు రాము , త్రీ టౌన్ నాయకులు అంకటి పాపారావు , జంగిలి రమణ , దార్ల శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

## వైఎంసిఏ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు



ఖమ్మం, జనవరి 23 ( వాయిస్ టుడే): ఖమ్మం యంగ్ మెన్స్ క్రిస్టియన్ అసోసియేషన్ (వై ఎం సి ఏ) యూత్ ఫెస్టివల్ లో భాగంగా 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఉమ్మడి ఖమ్మం జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించనున్నట్లు వైఎంసిఏ అధ్యక్షుడు, కార్పొరేటర్ బిజీ.క్లైమెంట్ తెలిపారు. ఈనెల 25, 26 తేదీల్లో ఖమ్మం మమతా రోడ్డులోని హార్వెస్ట్ స్కూల్ క్రీడా ప్రాంగణంలో ఇన్విటేషన్ వాలీబాల్ టోర్నమెంట్ జరుగుతుందని వెల్లడించారు. నగరంలోని తుమ్మల గడ్డలో వైఎంసిఏ జనరల్ బాడీ కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల బ్రోచర్ ను ఆవిష్కరించారు. అనంతరం అధ్యక్షుడు క్లైమెంట్ మాట్లాడుతూ.. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు, శరీరం, మనసు, ఆత్మలను సంరక్షించుకుంటూ సమాజం, సమకాలిన తారతమ్యాలను పారదోలాలనే లక్ష్యంతో ఈ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. క్రీడాకారులకు అవసరమైన వసతి, భోజన సౌకర్యం కల్పించనున్నట్లు చెప్పారు. ఈనెల 25న ఉదయం ప్రారంభమయ్యే వాలీబాల్ పోటీలకు ముఖ్యఅతిథిగా నగరపాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ, ఆత్మీయ అతిథులుగా జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి తుంబూరు సునీల్ రెడ్డి, హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవి మారుత్, ఎన్నారై గార కార్తిక్ హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. 26న పోటీల్లో విజేతలకు ఖమ్మం నగరపాలక కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఏసీపీ వి. సాంబరాజు చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని వెల్లడించారు. క్రీడాకారులు క్రీడాభిమానులు అధిక సంఖ్యలో హాజరై పోటీలను విజయవంతం చేయాలని కోరారు.




## ఎవరో చేసిన తప్పుకు మమ్మల్ని బాధ్యులను చేయొద్దు

### ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం లేదు

### ఖమ్మం జిల్లా హిజ్రా అసోసియేషన్ అధ్యక్షులు దోమల మేరీ

ఖమ్మం జనవరి 23 ( వాయిస్ టుడే ): ఖమ్మం జిల్లా స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖమ్మం జిల్లా హిజ్రా అసోసియేషన్ అధ్యక్షులు దోమల మేరీ మాట్లాడుతూ మా జీవనోపాధి కోసం భిక్షాటన చేసుకుంటూ జీవించే వ్యక్తులము తప్ప దొంగతనాలకు , ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి ప్రోత్సహించే వ్యక్తులము కాదు . ఎక్కడ ఏ తప్పు జరిగిన దానికి మమ్మల్ని బాధ్యులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . ఎందుకంటే సమాజంలో మేము తేలికగా , చులకనగా కనిపించే వ్యక్తులము . మమ్మల్ని అర్థం చేసుకుని జీవించమనండి . ఎలాగో కుటుంబాలకు సమాజానికి దూరమై బ్రతుకుతున్నాం . ఇప్పుడే సమాజంలో మేము గుర్తించబడుతున్నాం మా జీవితాలను చీకట్లోకి నెట్టకుండా కాపాడండి అని విలేకరుల సమావేశంలో ప్రార్థించారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం హిజ్రా అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ సోనీ , ఈసీ మెంబర్స్ ఆర్ మాధురి , రూప , నాగమణి తదితరులు పాల్గొన్నారు .

## విజయవంతంగా ముగిసిన యడవల్లి ప్రజా పాలన -గ్రామ సభ

ముదిగొండ మండలం జనవరి 23 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని యడవల్లి గ్రామంలో ప్రజాపాలన గ్రామ సభ విజయవంతం గా జరిగింది ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఆన్లైన్ అయిన దరఖాస్తుల వారి పేర్లు ప్రత్యేక అధికారులు చదివి విన్పించారు పథకాలలో పేర్లు రాని మరియు ఆన్లైన్ కానీ వారు మరల దరఖాస్తు చేసుకున్నారు ఈ కార్యక్రమం లో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కందిమల్ల వీరబాబు (మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు),చెరుకుపల్లి రాంబాబు (ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు)వల్లాల జ్యోతి, సంద్ర వెంకన్న,గ్రామ కాంగ్రెస్ నాయకులు యరకల శివ, ముదిగొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతగాని నాగరాజు, వెంకటేశ్వర్లు, ముదిగొండ మండల ప్రత్యేక అధికారులు మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఫలించిన ఎంపీ రఘురాం రెడ్డి కృషి

**కొత్తగూడెంలో విమానాశ్రయానికి ఓకే..**

**సానుకూలంగా స్పందించిన ఎయిర్ పోర్ట్ ప్రత్యేక నిపుణుల బృందం**



ఖమ్మం బ్యూరో, జనవరి 23 (వాయిస్ టుడే) : పారిశ్రామిక ప్రాంతమైన కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు చేయాలని.. తొలి నుంచీ ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి.. విశేష కృషి చేయగా అది సాకారం కాబోతోంది. ఢిల్లీ నుంచి వచ్చిన ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ ) ఉన్నతాధికారుల ప్రత్యేక పర్యవేక్షణ బృందం సర్వే అనంతరం.. ఇక్కడ విమానాశ్రయం ఏర్పాటుకు అంతా అనుకూలంగా ఉందని ప్రకటించారు.

**ఎంపీ విశేష కృషి..**

గతేడాది జూలైలోనే లోక్ సభ లో 377 నిబంధన కింద ఈ అంశాన్ని లేవనెత్తారు. దీనికి కేంద్ర విమానయాన శాఖ మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ.. సానుకూలంగా లిఖితపూర్వక సమాధాన మిచ్చారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఎంపీల బృందంతో కేంద్ర మంత్రిని కలిశారు. ఇక్కడ సర్వే జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.36 లక్షలు కేటాయింపజేశారు.

**ఏఏఐ అధికారులు, కలెక్టర్‌తో కలిసి భూములు పరిశీలించిన ఎంపీ**

విమానాశ్రయం ఏర్పాటు కోసం కేటాయించనున్న సుజాతనగర్, చుంచుపల్లి, కొత్తగూడెం మండలాల్లోని భూములను ఖమ్మం ఎంపీ రామసహాయ రఘురాంరెడ్డి.. కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఏఏఐ ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు. 950 ఎకరాల భూమి అందుబాటులో ఉందని, ఎలాంటి అభ్యంతరాలు లేకుండా పూర్తి సహకారం అందిస్తామని ఎంపీ సూచించారు. ప్రగతిశీల, పారిశ్రామిక అభివృద్ధికి మేలు చేసే ప్రాజెక్టుగా నిలిచి, ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని అన్నారు.

**కలెక్టరేట్‌లో సమీక్ష..**

పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సర్వే అనంతరం.. కొత్తగూడెంలోని కలెక్టరేట్ లో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, కలెక్టర్ జితేష్ వి పాటి ల్, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజెంటేషన్ ద్వారా.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యాటక ప్రాంతాల గురించి వివరించారు. సింగరేణి, కేటీపీఎస్, స్పాంజ్ ఐరన్, హెవీ వాటర్ ప్లాంట్.. తదితర ప్రతిష్టాత్మక కేంద్ర ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమలు ఉన్నాయని, దక్షిణ అయోధ్య భద్రాచలం పుణ్యక్షేత్రానికి వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారని వివరించారు. ఇక్కడి సానుకూల అంశాలను ఎంపీ రఘురాం రెడ్డి కూడా ప్రత్యేకంగా గుర్తు చేశారు.

**ఢిల్లీ నుంచి తుది నివేదిక ఇస్తా..**

కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుకు.. ఇక్కడి భౌగోళిక పరిస్థితి పూర్తి అనుకూలంగా ఉందని ఎయిర్ పోర్ట్ అథారిటీ ప్రత్యేక సర్వే పర్యవేక్షణ బృందం ప్రకటించింది. గత పది సంవత్సరాల వాతావరణ పరిస్థితులను క్రోడీకరిస్థామన్నారు. ఏ ఏ ఐ ఉన్నతాధి కారులు, సాంకేతిక నిపుణులు, తెలంగాణ ఏవియేషన్ కార్పొరేషన్ అధికారులు, ఇక్కడ తాము నిర్వహించిన సర్వే పూర్తి వివరాలను ఢిల్లీ లో కేంద్ర ప్రభుత్వానికి అందజేసి.. వీలైనంత త్వరలో విమానాశ్రయ పనులకు శ్రీకారం చుట్టేలా.. తుది నివేదిక విడుదల చేస్తామని ఎంపీ, కలెక్టర్ కు వివరించారు. అనంతరం ఈ బృందాన్ని ఎంపీ, కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో..: జిల్లా ఉన్నతాధికారులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, ఆళ్ల మురళి, యువజన నేత చీకోటి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నీ భావించగలం

**ఆర్టీవో వెంకటరమణ**



ఖమ్మం, జనవరి 23 (వాయిస్ టుడే): భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని ఆర్టీవో వెంకట రమణ అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా నగరంలోని బ్లుమింగ్ మైండ్ స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రోడ్డు సేఫ్టీ గురించి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన బాధ్యత కలిగి ఉండాలన్నారు. దేశంలో ప్రతి ఆర్టీసీ నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగుతుండగా, ప్రతి మూడు నిమిషాలకు అదే రోడ్డు ప్రమాదంలో ఒకరు మృత్యువాత పడుతున్నారని తెలిపారు. ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని వాపోయారు. రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి రూల్స్ ను పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు. ఈ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి వాటిపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. ట్రాఫిక్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ.. వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. కాబట్టి వాహనం నడిపేట ప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని చెప్పారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. ఈ విషయాలను ప్రతి వాహనదారులు గమనించాలని సూచించారు.




## అభివృద్ధి ప్రదాత మంత్రి సీతక్క...

**ప్రజాపాలనతోనే పేద ప్రజలకు మేలు...**

**జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ సీనియర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి**

వాయిస్ టుడే ములుగు జిల్లా బ్యూరో (జనవరి 23) ములుగు జిల్లా అభివృద్ధి ప్రదాత రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అని ప్రజాపాలనతోనే పేద ప్రజలకు మేలు జరుగుతుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జాతీయ మిర్చి రాష్ట్ర ఫోర్స్ డైరెక్టర్ నాశిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు గురువారం మంగపేట మండలం అకినేపల్లి మల్లారం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ఆమని అధ్యక్షతన నిర్వహించిన ఇందిరమ్మ గ్రామ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో కోట్లాది రూపాయలతో ములుగు జిల్లా అభివృద్ధి పథంలో పనిస్తుందని గుర్తు చేశారు అన్ని కులాలకు అన్ని మతాలకు అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అంతేకాకుండా మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు ప్రత్యేక కోటాలో ఇల్లు మంజూరు అవుతాయని ఆయన తెలిపారు గ్రామ సభలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల పంచాయతీరాజ్ శాఖ అధికారిణి మమత రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఏసుపాదం జిపి ప్రత్యేక పాలనాధికారిణి విజయలక్ష్మి వ్యవసాయ విస్తరణ అధికారిణి భావన ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ రాంబాబు అకినేపల్లి మల్లారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ మొయినుద్దీన్ కాంగ్రెస్ నాయకులు ధూళిపాల బాలకృష్ణ నాసిరెడ్డి నాగిరెడ్డి లక్కీ వెంకన్న కటుకూరు శేషయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజు పూలమ్మ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వ్యవసాయ భూములకు నీరు మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ ధ్యేయం

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ఆలేరు,భువనగిరి నియోజకవర్గాలకు వ్యవసాయ భూములకు నీరు,రహదారులు, మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం రోజు భువనగిరి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. మంత్రి మాట్లాడుతూ నూతన మార్కెట్ కమిటీ కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. రైతాంగానికి కావాల్సిన నిధులు ఇవ్వాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళు తుందన్నారు. మార్కెట్ కమిటీ అభివృద్ధికి, రైతులకు మేలు చేసే విధంగా మార్కెట్ యార్డ్ ల అభివృద్ధి కొరకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రైతులతో అన్ని రకాల పంటలు పండించే విధంగా కమిటీ చైర్మన్ లు కష్టపడి పని చేయాలన్నారు. రైతులు ధైర్యంగా వ్యవసాయం చేసుకునేందుకు రైతు భరోసా ఇవ్వడం జరుగుతుందన్నారు. మార్కెట్ కమిటీ యార్డ్ లకు గోడౌన్లు, కాంప్లెక్స్, భవనాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన పంటలు ధాన్యం కొనుగోలు సెంటర్లు లో అమ్మిన మూడు రోజుల్లోనే రైతులు ఖాతాలో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. రైతులు పండించిన సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్ కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. రైతులకు రుణమాఫీ కూడా చేయడం జరిగిందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రైతులకు సేవ చేసే భాగ్యం నూతన పాలకవర్గ సభ్యులకు దక్కిందని, బాధ్యతగా పనిచేసి మార్కెట్ కమిటీ అభివృద్ధి పై దృష్టి పెట్టాలన్నారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో జిల్లా గణనీయంగా ముందున్నారు. రైతు బాగుంటేనే, గ్రామాల అభివృద్ధి చెందుతాయని తెలిపారు. సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ గా ఇవ్వడం జరిగిందన్నారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకున్న పాలకమండలి పదవులు బాధ్యతతో నిర్వహించి అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. నాలుగు మండలాల్లో అత్యధికంగా వడ్లు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. చెరువులు కూడా నింపడం జరిగిందని అన్నారు. రైతులకు రుణ మాఫీ చేయడం కూడా జరిగిందని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి,రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి,గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ కునుకుంట్ల రేఖ బాబురావు, వైస్ చైర్మన్ రాజేష్ పైలెట్, పాలకవర్గ సభ్యులు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## రోడ్డు వెడల్పు ప్రతిపాదనను ఉపసంహరించుకోండి

**రోడ్డు వెడల్పు ప్రాంతాన్ని పరిశీలించిన సిపిఐ బృందం**

ఖమ్మం, జనవరి 23 (వాయిస్ టుడే) : ఒకరిద్దరి వ్యక్తిగత స్వార్థం కోసం చేసిన రోడ్డు వెడల్పు ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ డిమాండ్ చేశారు. రోడ్డు వెడల్పు పేరుతో పేదలకు అన్యాయం చేస్తే సహించేది లేదన్నారు. గురువారం ఖమ్మం త్రీటౌన్ పరిధిలోని పత్తి మార్కెట్ నుంచి ప్రకాష్నగర్ బ్రిడ్జి వైపు వెళ్లే రోడ్డును సిపిఐ నాయకులతో కలిసి దండి సురేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ రోడ్డును 80 అడుగుల మేర వెడల్పు చేస్తే పేదలకు చెందిన సుమారు 50 ఇండ్లు తొలగించాల్సి వస్తుందని దీనితో పేదలు భారీగా నష్టపోతారని ఆయన తెలిపారు. ప్రకాష్ నగర్ వరకు రోడ్డు విస్తరణకు సంబంధించి ప్రత్యామ్నాయ మార్గం ఉన్న ఒకరిద్దరు తమ భూముల విలువ పెంచుకోవడానికో లేదా ఇతరత్రా అవసరాల రీత్యా ఈ రోడ్డు వెడల్పు ప్రతిపాదిస్తున్నారని అధికార యంత్రాంగం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దీనిపై పునః పరిశీలన చేయాలని సురేష్ కోరారు. రోడ్డు వెడల్పుతో ఇండ్లను కోల్పోతున్న వారంతా నిరుపేదలని ఆ విషయాన్ని అధికారులు గుర్తెరగాలన్నారు. బలవంతం చేసి పేదలను ఇబ్బందులు పెడితే సిపిఐ సహించదని రోడ్డు వెడల్పును అడ్డుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి ఎస్కే జానిమియా, కార్పొరేటర్ బిజి క్లైమెంట్, జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం, పగడాల మల్లేష్, త్రీటౌన్ ఏరియా నాయకులు బి. సత్యనారాయణ, భూక్యా రవీందర్, నామ కుమార్, సురేష్, వి. లింగయ్య, వెంకన్న, వీరన్న, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్రా యాత్రికుల యాత్రలకు " తవాఫ్ " కొత్త ఒరవడి

ఖమ్మం జనవరి 23 ( వాయిస్ టుడే ): ఉమ్రా యాత్రలకు బయలుదేరే వారందరికీ ఉత్తమ సేవలు అందించేందుకు తవాఫ్ టూర్స్ అండ్ ట్రావెల్స్ హజ్ అండ్ ఉమ్రా సర్వీసెస్ నూతన ఒరవడిని తో ముందుకు వెళుతున్న తీరు ఉమ్ర యాత్రికులనుండి ప్రశంసలు పొందు తొందని సర్వీసెస్ నిర్వాహకులు మహమ్మద్ హాఫిజ్ జవ్వాద్ అహ్మద్ తెలిపారు. గురువారం ఖమ్మం నుండి 16 మందితో కూడిన బృందం ఉమ్రాకు బయలుదేరుతున్న సందర్భంగా జవ్వాద్ వారికి వేడుకోలు పలుకుతూ మక్కా, మదీనాలో యాత్రికులు అనుసరించాల్సిన విధి విధానాల గురించి వెల్లడిస్తూ మాట్లాడారు. ఏ సంస్థ కూడా తమ సంస్థ వలె ఉమ్రా యాత్రికుల విషయంలో ఇలాంటి ప్రత్యేక శ్రద్ధ , గైడెన్స్ తో కూడిన ఆధ్యాత్మిక సందేశాలు , శిక్షణ కార్యక్రమాలు చేయడం అరుదు అని తమ సంస్థ మాత్రం ఈ విషయంలో ఉమ్రా యాత్రికుల లక్ష్యం నెరవేరే విధంగా చూసుకోవటమే ప్రధానంగా పనిచేస్తామన్నారు. ఈనెల 20వ తేదీన 22 మందితో ఒక బృందం , నేడు 16 మందితో బృందం , ఈనెల 26వ తేదీన కూడా మరో 20 మందితో కూడిన బృందం ఉమ్రాకు వెళు న్నాయన్నారు. ఫిబ్రవరి 28వ తేదీ నుండి మార్చి నెల ఆఖరి వరకు రంజాన్ పవిత్ర మాసం ను పురస్కరించుకొని ప్రత్యేకంగా మూడు బృందాలను ఉమ్రాకు సిద్ధం చేస్తున్నమని తెలిపారు. ఉమ్రా అంటే కేవలం మక్కా , మదీనాల సందర్శన కాదని , అది ఆధ్యాత్మిక తో కూడిన , భక్తి ప్రపత్తులతో , ప్రత్యేక ప్రార్థనల మధ్య కొనసాగాల్సిన సందర్శన కార్యక్రమం అన్నారు.

## పాఠశాలకు మైక్ సెట్ వితరణగా అందజేసిన గ్రామస్తులు



ముదిగొండ మండలం జనవరి 23 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామ కాపురసుడైన సువర్నాపురం గౌడ సంఘం సొసైటీ అధ్యక్షులు గడ్డం కుమారస్వామి గౌడ్ వారి సతీమణి మాజీ ఆరవ వార్డు మెంబర్ గడ్డం వెంకటరమణ 5,000/- రూపాయలు మరియు గ్రామ యువకులైన పేరం వీరబాబు 2,000/- రూపాయలు, మాజీ ఎస్సెంసి చైర్మన్ సయ్యద్ నాగుల్ మీరా 1,000/- రూపాయలు, గడ్డం మల్లికార్జున్ తండ్రి బాబు 1,000/- రూపాయలు,పెద్దపొంగు వీరబాబు 1,000/- రూపాయలు అందించడం జరిగింది వారి సహకారంతో పాఠశాలకు సుమారు 12,000/- రూపాయలు విలువచేసే మైక్ సెట్ ని అందించడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల న్యూ లక్ష్మీపురం స్టాఫ్ ఉపాధ్యాయులు ప్రైమరీ హెడ్ మాస్టర్ బాణోత్ కిషన్, సీహెచ్ శ్రీనివాసరావు, పి.కోటేశ్వరరావు, ఎస్కే ముజఫర్, డీ రవి కిరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొప్పుల లక్ష్మయ్య భౌతిక కాయం వద్ద నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ తాత

ముదిగొండ జనవరి 23 వాయిస్ టుడే : ముదిగొండ మండలం పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన కొప్పుల లక్ష్మయ్య మృతి పట్ల వారి భౌతిక కాయం వద్ద ఎమ్మెల్సీ తాత మధుసూదన్ తదితరులు పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పించారు కొప్పుల లక్ష్మయ్య కుమారుడు కొప్పుల ఎల్లయ్య ఎమ్మెల్సీ తాత మధుసూదన్ గన్ మెన్ గా గత మూడు సంవత్సరాలుగా పనిచేస్తున్నారు ఈ విషయం తెలిసిన వెంటనే ఆయన వెంకటాపురం గ్రామానికి వచ్చి లక్ష్మయ్య మృతదేహం వద్ద పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పించారు వారి కుటుంబాన్ని పరామర్శించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు ఎమ్మెల్సీ వెంట గ్రామ మాజీసర్పంచ్ కోటి అనంత రాములు, పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ సామినేని హరి ప్రసాద్, మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, బంక మల్లయ్య,తోట ధర్మ, మీగడ శ్రీనివాస్ యాదవ్, గురుమూర్తి కోటేష్ ఉన్నారు.

